మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## రేపు శ్రీ శనీశ్వర జయంతి ఉత్సవాలు


బర్దీపూర్ దత్తగిరి ఆశ్రమ ఆవరణలోని శనీశ్వర విగ్రహం దృశ్యం

**ఝరాసంగం, మే 17, ప్రభాతవార్త:** ఈ నెల 19వ తారీఖున శ్రీ శనీశ్వర జయంతిని పురష్కరించుకుని బర్దీపూర్, ఏడాకులపల్లి గ్రామాల్లోని శ్రీశనీశ్వర దేవాలయాల్లో ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. జ్యేష్ఠ మాసంలో వచ్చే అమావాస్య పర్వదినాన శ్రీ శనేశ్వర జయంతి ఉత్సవాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఈ నెల 19వ తేదీన అమావాస్య పర్వ దినాన్ని పురష్కరించుకుని ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో జయంతి ఉత్సవాలను నిర్వహిం చుకునేం దుకు ఏర్పాట్లు చేస్తున్నారు. శనీశ్వర జయంతి సందర్భంగా శని దేవుడిక అభిషేకం, తైలాభిషేకం, పుష్పా భిషేకం, శని యజ్ఞం, పూర్ణాహుతి, మహా మంగళహారతి కార్యక్రమాలు, ఆలయానికి చేరుకున్న భక్తుల కు తీర్థ ప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు దత్తడిరి ఆశ్రమ పీఠాధితపి 108 వైరాగ్య శిఖామణి అవ దూతగిరి మహారాజ్ (అప్పగారు) పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో బాలుడి మృతి

### తండ్రి రాజుకు స్వల్పగాయాలు

**అక్కన్నపేట, మే 17, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి చెందిన సంఘటన అక్కన్నపేట మండలం నందారం గ్రామంలో బుధవారం రోజున చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని సోమాజితండాకు చెందిన దరావత్ రాజు తన మూడవ కుమారుడు తరుణ్ (12)ద్విచక్రవాహణంపై తన తండ్రితో కలిసి తమ వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి అక్కడి నుండి వారు నూతనంగా నిర్మించుకుంటున్న ఇంటికి వస్తుండగా నందారం స్టేజి వద్ద ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీ కొట్టడంతో బాలుడు తరుణ్ అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిసింది. తండ్రి రాజు స్వల్ప గాయలతో బయటపడ్డాడు. విషయం తెలుసుకున్న అక్కన్నపేట ఎస్ఐ తాండ్ర వివేక్ ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమ్మిత్తం హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన పాలిసెట్ పరీక్ష

### 2924 మంది విద్యార్థులకు గానూ 2820 హాజరు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని 8 పరీక్షా కేంద్రాలలో బుధవారం పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాలకు పాలిసెట్ 2023 నిర్వహించిన పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పాలిసెట్ పరీక్ష ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు నిర్వహించారు. 10 గంటలకు విద్యార్థులను లోనికి అనుమతించారు. ఇందురూ కళాశాలలో ఓ విద్యార్థి అలస్యంగా రావడంతో పరీక్ష రాయలేకపోయింది. 8 పరీక్షా కేంద్రాలలో 294 మంది విద్యార్థులకు గానూ 2,820 మంది విద్యార్థులు హాజరు కాగా 104 మంది విద్యార్థులు హాజరు కాలేదు. ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల పెద్దకోడూరులో 268 మంది విద్యార్థులకు గానూ 6 విద్యార్థులు హాజరు కాలేదు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 200 మంది విదా ్యర్థులకు గానూ 10 మంది, ఇందూరు ఇంజనీరింగ్ కళాశాలలో 380 మందికి గానూ 13 మంది విద్యార్థులు హాజరు కాలేదు. ప్రతిభ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో 275 మంది విద్యార్థులకు గానూ 9 మంది హాజరు కాలేదు. ఎస్అర్‌కే డ్రీ కళాశాలలో 300 మంది విద్యార్థులకు గానూ 14 మంది, బిఎంఅర్ డిగ్రీ కళాశాలలో 500 మంది విద్యార్థులకు గానూ 22 మంది విద్యార్థులు హాజరు కాలేదు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎ సెంటర్‌లో 500 మంది విద్యార్థులకు గానూ 18 మంది, బి సెంటర్‌లో 500 మంది విద్యార్థులకు గానూ 12 మంది విద్యార్థులు హాజరు కాలేదు.

## ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అసమర్థత వల్లే డివిజన్ ఆలస్యం

- వచ్చే ఎన్నికల్లో ఆమెను ఇంటికి పంపడం ఖాయం
- కలెక్టరేట్ ప్రారంభం రోజున సీఎంను అడ్డుకుంటాం
- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి


బహిరంగ సభలో మాట్లాడుతున్న కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

**రామాయంపేట, మే 17, ప్రభాతవార్త :** మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అసమర్థత కారణంగానే రామాయంపేట రెవెన్యూ డివిజన్ ఆలస్యం అవుతుందని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు ఆమెను ఇంటికి పంపిస్తారని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. బుధవారం రామాయంపేటను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని ఏకైక లక్ష్యంతో జేఏసీ ఆధ్వర్యంలో, డీసీసీ అధ్యక్షుడు తిరుప తిరెడ్డి నేతృత్వంలో రామాయంపేట పట్టణంలో చేపట్టిన భారీ ర్యాలీ, బహిరంగ సభ విజయవంతమైంది. పట్టణంలోని ఇందిరా గాంధీ విగ్రహం నుండి ప్రారంభమైన ఈ భారీ ర్యాలీ పట్టణ పురవీధుల గుండా సాగుతూ వివేకానంద సర్కిల్ గుండా మెదక్ చౌరస్తావరకు చేరుకుంది. అక్కడ వంటావార్పుతో పాటు సభ నిర్వ హించారు. రామాయంపేట మండలంతోపాటు నార్సింగి, చిన్న శంకరంపేట, నిజాం పేటమండలాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు డివిజన్‌కు అనుకూ లంగా నినాదాలు చేస్తూ కదం తొక్కారు. సుమారు 3 నుండి 4వేల మంది వరకు ప్రజలు ఈ ర్యాలీలో పాల్గొనగా వారందరికి కాంగ్రెస్ పార్టీ తరపున అన్నదానం ఏర్పాటుచేశారు. అనంతరం సభాస్థలి వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో డీసీసీ అధ్యక్షులు తిరు పతిరెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్ తెచ్చే పూర్తి బాధ్యత తనదేనని, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి నిర్లక్ష్య వైఖరి కారణంగానే డివిజన్ రావడం లేదని ఆరోపించారు. పద్మ కళ్లుతెరిచి చూడు... ఈరోజు రామాయంపేట పట్టణంలో వేలాది మంది రెవెన్యూ డివిజన్ కోసమై రోడెక్కారు. నీకు రాజకీయ బిక్ష పెట్టిన రామా యంపేటను అభివృద్ధి చేయడం పక్కనపెట్టి, మీ ఆస్తులు పెంచు కొనే పనిలో ఉన్నారని దుయ్యబట్టారు. వారంరోజుల్లోనే రెవెన్యూ డివిజన్ కోసం స్థానిక జేఏసీ సభ్యులను టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వద్దకు తీసుకెళ్లి ఆయన సమక్షంలోనే రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై హామీ ఇప్పిస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మూడునెలల్లో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసే బాధ్యత తానే స్వయంగా తీసుకుంటానని తెలిపారు. గతంలో రామాయంపేట నియోజకవర్గంగా ఉండేదని, నేడు మెదక్ నియో జకవర్గంలో రామాయంపేట మండలం ఉందన్నారు. ఇలా ఒక్కొక్క టి చెప్పుకుంటూ వెళ్తే రామాయంపేట నుండి కార్యాలయాల తరలింపు వంటివి అనేకం జరిగాయన్నారు. ఇక్కడినుండి పోవడం తప్ప రావడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. ఈరోజు సుమారు 5 వేల మందితో నిరసన వ్యక్తం చేస్తున్నాం...ఒకవేళ ఎమ్మె ల్యేనుండి, ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోతే త్వరలో మెదక్ కలెక్టరేట్ ప్రారంభానికి వస్తున్న సీఎం కేసీఆర్‌ను 10 వేలమందితో అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు.పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతల యాదగిరి, పీసీసీ సభ్యుడు మామిండ్ల ఆంజనేయులు, కిసాన్ సెల్ జిల్లా అధ్య క్షుడు ప్రభాకర్‌రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పల్లె రాంచం దర్‌గౌడ్, బీసీ సెల్ జిల్లా ప్రధానకార్యదర్శి విప్లవ్‌కుమార్, ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్, జేఏసీ నాయకులు ఎనిశెట్టి అశోక్‌గుప్త, రేవెల్లి వినయ్‌సాగర్, చింతల శేఖర్, సుంకోజు దామో దర్, 1వ వార్డు కౌన్సిలర్, ఎస్‌సి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బొర్ర అనిల్‌కుమార్, రెడ్డమైన నరేష్, పోచమ్మల అశ్విని, దోమకొండ యాదగిరి, పోచమ్మల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమే ష్‌రెడ్డి, మెదక్ పట్టణ అధ్యక్షుడు గుడిరి ఆంజనేయులు, జిల్లా కార్య దర్శి బైరం కుమార్, ఎస్‌టీ సెల్ జిల్లా అద్యక్షుడు ప్రేమ్ రాథోడ్, రామాయంపేట మండల అధ్యక్షుడు శ్యామ్‌రెడ్డి, చిన్న శంకరంపేట మండల అధ్యక్షుడు పోతరాజు రమణ, నిజాంపేట మండల అద్య క్షుడు లింగంగౌడ్, నార్సింగి మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, హవేలి ఘనపూర్ లక్కరసు శ్రీనివాస్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు చింతల స్వామి, ఉపాధ్యక్షుడు రొయ్యల హరిప్ర సాద్, ఎస్‌సి సెల్ పట్టణ అధ్యక్షుడు బొట్ల బాబు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటేశ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మధుసూదన్, అసెం బ్లీ అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి మర్కు సతీష్ సాగర్, యూత్ నాయకులు భాను, శ్రీకాంత్ పటేల్, సల్మాన్, సద్దామ్ పాల్గొన్నారు.

## మల్లినాథ సూరి ఇక్కడి వారు కావడం గర్వించదగ్గ విషయం

**రాష్ట ఉన్నత విద్యా కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి**


విశ్వ విద్యాలయం ఏర్పాటుకు స్థల పరిశీలన గురించి చర్చిస్తున్న లింబాద్రి, కలెక్టర్ రాజర్షిషా, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**కొల్చారం, మే17 భ్రాతవార్త:** తెలుగు సాహిత్య రంగంలో జాతీయ స్థాయిలో ఖ్యాతి తెచ్చిన మల్లినాథ సూరి ఇక్కడి వారు కావడం జిల్లా ప్రజలు గర్వించదగ్గ విషయమని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి అన్నారు. ఆయన స్వస్థలం కొల్చారంలో కొలాచల మల్లినాథసూరి పేరుపై సంస్కృత విశ్వ విద్యాలయం ఏర్పాటుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యచరణకు ఆదేశించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. బుధవారం జిల్లా కలెక్టర్ రాజర్షిషా, నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, అదనపు కలెక్టర్ రమేష్, కౌన్సిల్ వైస్ చైర్మన్ వెంకటరమణ, మహారాష్ట్రలోని రామ్‌టెక్ సంస్కృత విశ్వ విద్యాలయం వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ మధుసూదన్, ఉస్మానియా విశ్వ విద్యాలయం సంస్కృత అకాడమీ డైరెక్టర్ ప్రొఫెసర్ నీలకంఠం, కాలేజీ ఎడ్యుకేషన్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు డా. యాదగిరిలతో కలిసి విశ్వ విద్యాలయం కోసం అధికారులు గుర్తించిన 30 ఎకరాల స్థలం ప్రాంతాన్ని, మరోచోట గుర్తించిన 27 ఎకరాల స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాహిత్య రంగంలో మెదక్ జిల్లాకు వన్నె తెచ్చిన మల్లినాథ సూరి స్వస్థలమైన కొల్చారంలో సంస్కృత విశ్వ విద్యాలయం ఏర్పాటు చేయుటకు కార్యాచరణ చేపట్టవలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యాశాఖను ఆదేశించారని గుర్తు చేశారు. విద్యాశాఖ మంత్రి సూచనల మేరకు క ఒల్చారంలో సంస్కృత విశ్వ విద్యాలయం ఏర్పాటుకు రెండు ప్రాంతాలలో స్థలాను పరిశీలించామని, జిల్లా కలెక్టర్ రాజర్షిషా, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిలు స్థలాలపై పూర్తి సహకారం ఇచ్చారని అన్నారు. అట్టి స్థలాలు రోడ్డుకు సమీపంలో ఉండటం, బోరు పడే అవకాశాలు ఉన్నాయని గుర్తించామన్నారు. మౌలిక సౌకర్యాలతో సంస్కృత విశ్వ విద్యాలయం ఏర్పాటుకు స్థలం ఎంపికైన సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామని లింబాద్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, ఆత్మ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఆర్డీవో సాయిరాం, తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో గణేష్‌రెడ్డి, ఎంపీపీ మంజుల కాశీనాథ్, జెడ్పీటీసీ మేఘమాల సంతోష్‌కుమార్,ాెదక్ డీఎస్పీ సైదులు, సర్పంచి ఉమా రాజాగౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీశంకర్‌గుప్త, ఎ బీఆర్ఎస్ నాయకులు దేవన్నగారి శేఖర్, మాజీ ఉప సర్పంచి చౌరిగారి చిన్న రాములు, ఎంపీటీసీ పాల్వంచ అరుణా కృష్ణాగౌడ్, ఉప సర్పంచి చెన్నయ్య, రాజాగౌడ్, సంతు, కాశీ, సొసైటీ చైర్మన్లు చిన్నారం ప్రభాకర్, మనోహర్, ఆర్ఐ ప్రభాకర్, కారోబార్ వడ్ల ప్రభాకర్, యాదగిరి పాల్గొన్నారు.

## రైతు ఆత్మహత్యలపై కదం తొక్కిన కాంగ్రెస్

### ప్రభుత్వ వైఖరి వల్లే ఆత్మహత్యలు : పీసీసీ నేతలు సుప్రభాతరావు, మ్యాడం బాలకృష్ణ


కలెక్టర్ రాజర్షిషాకు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**మెదక్ మున్సిపాలిటీ, మే17 ప్రభాతవార్త:** రైతు ఆత్మహత్యలపై కాంగ్రెస్ పార్టీ కదం తొకినకంది. పంట నష్టం భరించలేక ఆత్మహత్య చేసుకున్న అన్నదాత కుటుంబాలను ఆదుకోవాలని మెదక్‌లో భారీ ఆందోళనకు సిద్ధపడింది. బుధవారం పట్టణంలోని వెల్‌కమ్ బోర్డు నుండి జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించింది. రైతు ఆత్మహత్య బాధిత కుటుంబాలతో కలిసి ఈ ర్యాలీలో భారీ ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. కలెక్టరేట్‌కు చేరుకొని ఆందోళనకు దిగారు.

**అడ్డుకునేందుకు పోలీసుల యత్నం..**

తెలంగాణ పీసీసీ నేతలు సుప్రభాతరావు, మ్యాడం బాలకృష్ణల ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు ర్యాలీగా కదులుతుండగా పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. పోలీసుల బారికేట్లు దాటుకొని కాంగ్రెస్ కార్యకర్తలు ముందుకు కదిలారు. కలెక్టర్ బయటకు రావాలంటే ఆందోళన నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజర్షిషా సమీక్షా సమావేశంలో ఉండగా కార్యకర్తలు నినాదాలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్‌లోకి కాంగ్రెస్ నేతలు సుప్రభాతరావు, మ్యాడం బాలకృష్ణలతో పాటు రైతు ఆత్మహత్య బాధిత కుటుంబాలతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

**రైతు ఆత్మహత్యలకు ఎమ్మెల్యే పద్మ బాధ్యత వహించాలి**

మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలో గడిచిన రెండు నెలల కాలంలో ఐదుగురు రైతుల ఆత్మహత్యలకు పాల్పడ్డారని తెలంగాణ పీసీసీ నేతలు సుప్రభాతరావు, మ్యాడం బాలకృష్ణలు ఆరోపించారు. నియోజకవర్గంలో ఐదు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే ఎమ్మెల్యే ఇప్పటి వరకు పరామర్శించలేదని విమర్శించారు. రైతు ఆత్మహత్యలకు ఐదు లక్షల రూపాయల నష్టపరిహారం అందించాల్సినప్పటికీ ఇప్పటి వరకు కనీసం విచారణ కూడా చేయడం లేదన్నారు. ఎమ్మెల్యే చొరవ తీసుకొని మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన రైతు ఆత్మహత్యలపై విచారణ జరిపించి తక్షణమే వారికి పరిహారం అందజేసేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆర్కెల, షేర్‌పల్లి, జక్కన్నపేట బాధిత కుటుంబాల సభ్యులు పాల్గొని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ హాఫీజ్, చిన్నశంకరంపేట వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, ఎంపీటీసీలు శివకుమార్, ప్రసాద్‌గౌడ్, గొండ స్వామి, నార్సింగి మండల అధ్యక్షులు గోవర్ధన్, హవేళిఘనపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అక్బర్, పాపన్నపేట మండలం నాయకులు పంతుల భూమన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు భరత్ గౌడ్, అనుదీప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పరిసర ప్రాంత రైతులు తదితరులు పాల్గొన్నారు.


అల్లాదుర్గం శివారులో పులి చేతిలో చంపబడిన గేదె దూడను పరిశీలిస్తున్న ఫారెస్ట్ అధికారులు

## అల్లాదుర్గం శివారులో గేదె దూడను చంపిన చిరుత పులి

### భయాందోళనలో ప్రజలు

**అల్లాదుర్గం, మే17 ప్రభాతవార్త:** మెదక్ జిల్లా అల్లాదుర్గం శివారులో చిరుత పులి గేదె దూడపై దాడి చేసి చంపివేసిన సంఘటన కలకలం రేపింది. అల్లాదుర్గం మండలం సాయిదంపల్లి గ్రామానికి చెందిన మల్లయ్య అనే రైతు గత రాత్రి వరి పంట కోస్తుండగా పొలం ప్రక్కనే కట్టివేసిన గేదె దూడపై చిరుత పులి దాడిచేసి చంపివేయగా అది చూసిన రైతు భయంతో ఊరిలోకి పరిగెత్తి గ్రామస్థులకు చిరుత దాడి విషయం తెలిపాడు. బుధవారం ఉదయం కొందరు గ్రామస్థులు కలిసి సంఘటన స్థలానికి వెళ్లి చూడగా చిరుత పులి గేదె దూడను తినివేసి తల, మెడ భాగాన్ని అలాగే వదలి వెళ్లింది. చిరుత పులి దాడి విషయం గ్రామస్థులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకున్న ఎఫ్ఆర్‌వో వికాస్ రైతు మల్లయ్యను అడిగి వివరాలు తెలుసుకొని పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి దాడి చేసింది చిరుత పులే అని నిర్ధారించిన సిబ్బంది ఆనవాళ్లు సేకరించారు. అల్లాదుర్గం, సాయిదంపల్లి, నీలకంటిపల్లి, అప్పాజిపల్లి గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అడవిలోకి ప్రజలు కొన్ని రోజుల పాటు వెళ్లొద్దని, పశు కాపరులు సాయంత్రం త్వరగా అడవిలో నుండి ఇంటికి వచ్చేయాలని డీఎఫ్‌వో వికాస్ ప్రజలకు సూచించారు. చిరుత పులి దాడిలో మరణించిన గేదె దూడకు వచ్చే నష్టపరిహారం రైతుకు అందజేస్తామని, ఎవరూ చిరుత పులి కోసం ఉచ్చులు ఏర్పాటు చేయడం లాంటివి చేయవద్దన్నారు. అలా చేస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. చిరుత పులి కదలికలు తెలుసుకునేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు.

**గతంలో కూడా సంచరించింది ఈ పులే..**

మండల పరిధిలోని అప్పాజిపల్లి, నీలంకటిపల్లి గ్రామాల మధ్య గత రెండు నెలల క్రితం చిరుతపులి సంచరిస్తున్నట్లు గ్రామస్థులకు కంటపడటంతో ఈ విషయాన్ని వార్త దినపత్రికలో ప్రచురించడం జరిగింది. ఫారెస్ట్ అధికారులు అప్పట్లో వచ్చి చిరుత పులి ఆనవాళ్లు సేకరించినా ఇక్కడ చిరుత పులి లేదని, ఊహాగానాలే అని కొట్టిపాడేశారు. అదే చిరుత పులి ప్రక్కనే ఉన్న సాయిదంపల్లి శివారులో గేదె దూడను చంపివేయడంతో ఇక్కడ కనబడిన పులే అక్కడ సంచరిస్తుందని గ్రామస్థులు తెలిపారు. ఫారెస్ట్ అధికారులు నిర్లక్ష్యం వహించడంతో పాటు ఈ ప్రాంతంలో చిరుత పులి సంచరిస్తూ మూగ జీవాలను బలి తీసుకుంటుందని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చిరుత పులి ఆనవాళ్లను సేకరించి చిరుత పులిని పట్టుకునేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. గేదె దూడను చిరుత పులి చంపిన విషయం మండలంలో ప్రచారం జరగడంతో ప్రజలు భయంతో జంకుతున్నారు.

## ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రభుత్వం గుర్తింపు


అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్
మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**శివ్వంపేట, మే17 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సీఎం కప్ క్రీడోత్సవాలు మెదక్ జిల్లాలో మూడు రోజుల పాటు విజయవంతంగా జరిగాయని అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ తెలిపారు. శివ్వంపేట మండలం గోమారం గ్రామంలో జరిగిన క్రీడోత్సవాలు మంగళవారం నాటితో విజయవంతంగా ముగిసాయి. ఈ క్రీడోత్సవాలకు మండలంలోని వివిధ గ్రామాల నుండి 20 జట్లు క్రీడల్లో పాల్గొన్నాయి. మొదటి స్థానంలో వాలీబాల్ క్రీడలో గుండ్లపల్లి జట్టు మొదటి స్థానం, రెండవ స్థానంలో గోమారం జట్టు నిలిచాయి. ఈ కా్యక్రమానికి క్రీడోత్సవాల నిర్వహణ కమిటీ చైర్మన్, ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రభుత్వం తప్పకుండా గుర్తింపు కల్పిస్తుందని, యువత కూడా అన్ని రంగాల్లో ఉన్నత స్థానాలకు ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా ముందుకు వెళ్లాలన్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ యువత ఆర్థికాభివృద్ధి కోసం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక చర్యలు తీసుకుంటున్నాయని ఆయన గుర్తు చేశారు. శివ్వంపేట మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ప్రతి ఒక్కరితో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు సహకారం అందించాలని ఆయన సూచించారు. సీఎం కప్ క్రీడోత్సవాలకు సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గెలుపొందిన జట్లకు అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, ఎమ్మెల్యే మదన్‌రెడ్డిల చేతుల మీదుగా కప్‌లతో పాటు మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి, టీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు సుధీర్‌రెడ్డి, ఉప సర్పంచి కాముని శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు నర్సింహారెడ్డి, లాయక్, వ్యాయామ ఉపాధ్యాయులు కిషోర్, మంచె ఆంజనేయులు, నరేష్, ప్రవీణ్, రహీమ్ తదితరులు పాల్గొన్నారు. మొదటి స్థానంలో నిలిచిన జట్టుకు 5 వేల రూపాయలు, రెండవ స్థానంలో గెలించిన జట్టుకు 3 వేల రూపాయలన గదు ప్రోత్సాహకాన్ని పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి అందజేశారు.

## క్రీడల ప్రోత్సాహానికి సిఎం కెసిఆర్ కృషి : ఎమ్మెల్సీ


బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

**మర్కుక్, మే 17 (ప్రభాతవార్త):** గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల ప్రోత్సాహానికి సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి అన్నారు. మండలకేంద్రం మర్కుక్‌లో గత రెండు రోజుల పాటు నిర్వహించిన మండల స్థాయి సిఎం కప్ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు ప్రథమ, ద్వితీయ బహుమతులను అందజేశారు. కబడ్డీలో పాములపర్తి, భవానందపూర్, ఖోఖోలో మర్కుక్, భవానందపూర్, వాలీబాల్‌లో శివారువెంకటాపూర్, మర్కుక్, షాట్‌పుట్‌లో పాములపర్తి, భవానందపూర్, రన్నింగ్‌లో ప్రథమ, ద్వితీయ రెండు స్థానాల్లో మర్కుక్ క్రీడాకారులు గెలుపొందగా బుధవారం ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, అడీషనల్ పిడి కౌసల్యాదేవిలతో కలిసి బహుమతులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు, యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఐపిఎల్ లాంటి క్రీడల్లో గ్రామీణ ప్రాంత క్రీడాకారులు స్థానం సంపాదించాలని సూచించారు. మర్కుక్ మండల క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చాక ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. డబుల్ ఇంజన్ సర్కార్ బిజెపి మన రాష్ట్రంపై వివక్ష చూపుతుందని ఆరోపించారు. అనంతరం మర్కుక్ మండల క్రీడాకారులు జిల్లా స్థాయిలో రాణిస్తే రూ.20వేలు, రాష్ట్ర స్థాయిలో విజయం సాధిస్తే రూ.40వేల ప్రోత్సాహక నగదు బహుమతిని అందజేస్తామని ఎంపిపి పాండుగౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డిలు హామీ ఇచ్చారు. సిఎం కప్ క్రీడలకు సహకరించిన సర్పంచ్ భాస్కర్‌తో పాటు క్రీడలు నిర్వహించిన కోచ్‌లు సంతోష్, ప్రవీణ్‌లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శివారువెంకటాపూర్ సర్పంచ్ మంజుల నర్సింలు, బిఆర్ఎస్ నాయకులు తుమ్మ కనకయ్యముదిరాజ్, ఎంపిడిఓ ప్రవీణ్, కొండపోచమ్మ డైరెక్టర్ మాధవరెడ్డి, వంటిమామిడి ఏఎంసి డైరెక్టర్ ప్రవీణ్‌చారి, మండల సూపరింటెండెంట్ ప్రభాకర్, వార్డు సభ్యులు బాపురెడ్డి, కార్యదర్శులు స్వప్న పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కారు దగ్ధం

**ములుగు, మే 17 (ప్రభాతవార్త):** ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి కారు దగ్ధమైన సంఘటన ములుగు మండలం ఆర్అండ్ఆర్ కాలనీ మామిడ్యాల గ్రామంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని బహిలంపూర్ గ్రామానికి చెందిన కిష్టాగౌడ్ అతని సొంత మారుతి జెన్ కారులో గజ్వేల్‌కు వెళ్ళి తిరిగి వస్తున్న క్రమంలో కారులో ఎసి ఎలక్ట్రిక్ వైర్లు షార్ట్ సర్క్యూట్ కావడంతో మండలు చెలరేగాయి. అతను వెంటనే అప్రమత్తమై కారులో నుండి దిగిపోవడంతో ప్రాణాపాయం తప్పగా కారు పూర్తిగా దగ్ధమైంది. మంటలు పెద్దఎత్తున ఎగిసిపడడంతో స్థానికులు నీళ్ళు చల్లి మంటలను ఆర్పివేశారు.


దగ్ధమవుతున్న కారు

## వెల్టూర్‌ను సందర్శించిన ఎన్ఆర్ఎల్ఎం బ్యాంకర్ల బృందం


వెల్టూర్‌ని సందర్శించిన ఎన్ఆర్ఎల్ఎం బ్యాంకర్ల బృందం

**సదాశివపేట, మే 17, ప్రభాతవార్త:** మండలంలోని వెల్టూర్ గ్రామాన్ని ఎన్ఆర్ఎల్ఎం బ్యాంకర్ల బృందం బాధ్యు లు బుధవారం సందర్శించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన చిన్న సంఘాల పనితీరు, గ్రామైఖ్య సం ఘంలో చేపడుతున్న కార్యక్రమాలపై చర్చించారు. మహిళలు సంఘాలుగా ఏర్పడక ముందు, ఏర్పడ్డాక మహిళల ఆర్థిక స్థితిగతులను అడిగితెలుసుకున్నారు. గ్రామైఖ్య సంఘం నుంచి రుణాలు పొందుతున్న తీరుపై ఆరా తీశారు. మండల మహిళా సమైఖ్య సమావేశంలో చేపడుతున్న కార్యక్రమాల గురించి అడగితెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఎల్ఎం బృంధం సభ్యులు, ఎస్‌బిఐ ఏడిబి, ఎపిజివిబి బ్యాంక్ అధికారులు, డిపిఎం ఐబి రవీందర్, ఎన్ఎన్ ఆర్ఎం మోహన్‌రెడ్డి, సీసీ ఎన్ఎస్ ఎమ్ మండల ఏపీఎం నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి

## సిఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలి

**- అదనపు కలెక్టర్ వీరారెడ్డి**

**సంగారెడ్డి బ్యూరో, మే 17, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ పోటీలను విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన చాంబర్‌లో సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీల నిర్వహణ ఏర్పాట్ల ప్రణాళికపై జిల్లా యువజన క్రీడల, విద్య, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ, మిషన్ భగీరథ, వైద్య, మున్సిపల్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేసేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈనెల 22 నుండి 24 వరకు జిల్లా స్థాయిలో నిర్వహించనున్న క్రీడా పోటీలకు ముందస్తు ప్రణాళికతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. క్రీడా పోటీల నిర్వహణకు అవసరమైన ఆయా కమిటీలను ఏర్పాటు చేయాలని యువజన క్రీడల అధికారికి సూచించారు. వేసవి తీవ్రత అధికంగా ఉన్నందున ఉదయం, సాయంత్రం సమయాలలో పోటీలను నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా యువజన క్రీడల అధికారి రాంచందర్‌రావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా ఇంటర్మీడియేట్ అధికారి డివైడబ్లు సూపరెండెంట్ జావీద్, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్, డిఎల్‌పిఓ సతీష్, మిషన్ భగీరథ ఈఈ పాషా, మెడికల్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

**కొండాపూర్, మే 17, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల బలాన్ని చాటిచెప్పేందుకే తాము ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర చేనేత అభివృద్ధి సహకార సమస్త కార్పొరేషన్ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డినియోజకవర్గంలో బుధవారం మల్కాపూర్ శివారులో వెంకటేశ్వర ఫంక్షన్‌హాల్‌లో మండల బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భాంగా వారు మాట్లాడుతూ మన బలగాన్ని చూపించుకోవాలనే సమ్మేళనాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల్లో బీఆర్ఎస్ కున్న ఆదరణను జీర్ణించుకోలేని స్థితిలో బిజెపి, ఇతర పార్టీలు ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన అన్ని పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రజలకు ప్రభుత్వ పథకాల గురించి వివరించాల్సిన అవసరముందన్నారు. రేపు ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్‌కు తప్ప ఇతర పార్టీలకు లేదన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి పద్మవతి పాండురంగం, మండల అధ్యక్షులు విఠల్, డిసిసిబి ఛైర్మన్ పట్నం మాణిక్యం, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు విజయ్ భాస్కర్‌రెడ్డి, సిడిసి కపాల బుచ్చిరెడ్డి, మల్లగౌడ్, ఎంపిటిసిలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్వరలో చిల్డ్రన్స్ పార్కు పనులు పూర్తి

**దుబ్బాక, మే 17, ప్రభాతవార్త:** దుబ్బాక పట్టణంలోని 18వ వార్డులో 15లక్షలతో నిర్మిస్తున్న చిల్డ్రన్స్ పార్క్ నిర్మాణ పనులు త్వరలోనే పూర్తి చేసి పట్టణ ప్రజలకు అందుబాటులో తీసుకొస్తామని పురపాలక కమిషనర్ పాతూరి గణేష్‌రెడ్డి తెలిపారు. బుధవారం చిల్డ్రన్స్ పార్క్ నిర్మాణ పనులను గుత్తేదారుతో కలిసి ఆయన మాట్లాడుతూ పార్కులో కేర్బువాల్స్ నిర్మాణం పూర్తయిందని పిల్లలకు కూర్చోవడానికి పండ్ల ఆకృతి తరహాలో ఆరు సిమెంటు కుర్చీలను తయారు చేయించామన్నారు. పార్కులో చిన్నారుల కోసం ఊయలలు, జారుడు బల్లలు, నిచ్చెనలు, రంగులరాట్నంతో పాటు పచ్చని గడితో రహదారి నిర్మాణాలను చేపడుతున్నామన్నారు. అనంతరం లచ్చపేట 10వ 11వ వార్డులో కొనసాగుతున్నా కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించారు. ఆయన వెంట పురపాలక సిబ్బంది దిలీప్, రాజు ఉన్నారు.

## సిఎం కప్ విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేత

**దుబ్బాక, మే 17, ప్రభాతవార్త:** దుబ్బాక మండల కేంద్రంలో ఈ నెల 15న ప్రారంభమైన మండల స్థాయి సీఎం కప్ 2023 క్రీడా పోటీల్లో భాగంగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని విజయం సాధించిన క్రీడాకారులకు మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితభూంరెడ్డి, జడ్పిటిసి కడతాల రవీందర్‌రెడ్డి, ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్‌రెడ్డి, చేతుల మీదుగా ప్రశంసాలు పత్రాలను అందజేశారు. విజేతలను జిల్లాస్థాయి పోటీలకు పంపనున్నారు. క్రీడాకారులు ఇదే స్ఫూర్తితో జిల్లాస్థాయి పోటీల్లో దుబ్బాక ఖ్యాతిని మరింత పెంచేలా కృషి చేయాలని కోరారు. తహసీల్దార్ ఎండి సలీంమియా, మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్‌రెడ్డి, ఎంపిడివో భాస్కర్‌శర్మ, ఎంఈఓ ప్రభుదాస్, ఎంపిఓ నరేందర్ రెడ్డి, ఆయా పాఠశాల పిఇటిలు, పలువురు పాల్గొన్నారు.

## రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలి

**దుబ్బాక, మే 17, ప్రభాతవార్త:** పట్టణంలోని వందపడకల ఆసుపత్రిలో నిర్వహించిన అభివృద్ధి కమిటీ సమావేశంలో బుధవారం దుబ్బాక శాసన సభ్యులు మాధవనేని రఘునందన్ రావు తో పాటుగా ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితభూంరెడ్డి, జడ్పిటిసి కడతాల రవీందర్‌రెడ్డి, హస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ హేమ్రాజ్ సింగ్, తహసీల్దార్ ఎండి సలీంమియా, మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం దుబ్బాక వంద పడకల ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ను సందర్శించి, రోగులను పరామర్శించి, వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ దేవుని లలిత, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై జనుము,జీలుగ విత్తనాలు పంపిణీ

**శామీర్‌పేట, మే 17, ప్రభాతవార్త**

పచ్చిరొట్ట ఎరువులైన విత్తనాలు జనుము,జీలుగ 65శాతం సబ్సిడీపై రైతులకు అందించటానికి శామీర్‌పేట రైతు సేవా సహకార సంఘంలో, మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని రైతువేదికలో సిద్దంగ ఉన్నట్లు డిసిఎంఎస్ వైస్‌చైర్మన్, శామీర్‌పేట సొసైటీ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై వాటిని అందిస్తున్నందున రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించా రు. బుధవారం శామీర్‌పేట సొసైటీలో జనుము,జీలుగ విత్తనాలను సబ్సిడీపై రైతు లకు ఆయన పంపిణీ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగ సొసైటీ చైర్మన్ ఆర్. మదుకర్‌రెడ్డి మాట్లాడుతూ పొలాల్లో భూసారం పెంచుకోవటానికి, అధిక దిగుబడి సాధించటానికి పచ్చి రొట్ట ఎరువులను వేయాలని రైతులకు సూచించారు. శామీర్‌పేట మండల వ్యవసాయాధికారి రమేశ్, మూడు చింతలపల్లి మండల వ్యవసాయ అధికారిణి కృష్ణవేణిలు మాట్లాడుతూ ఈ పచ్చి రొట్ట విత్తనాలు 65 శాతం సబ్సిడీపై జనుము (40కిలోలు), బస్తా పూర్తి ధర 3,500 రూపాయలు అని, సబ్సిడీ 2,275 రూపాయలు అని, రైతు ధర చెల్లించాల్సింది 1,225 రూపాయలు అని వివరించారు. జీలుగ (30కిలోలు బస్తా), పూర్తి ధర రూ.2,408, సబ్సిడీ 1,565 రూపాయలు ఉండగ, ఇక రైతు చెల్లించాల్సిన ధర 843రూపాయలు అని వారు తెలిపారు. శామీర్‌పేట రైతు సేవా సహకార సంఘంలో, మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని రైతువేదికలో రైతులకు అందుబాటులో ఉన్నట్లు రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయా మండలాల వ్యవసాయ అధికారులు సిహెచ్ రమేశ్, కృష్ణవేణిలు పేర్కొన్నారు. రైతులు పట్టాదారు పాసుబుక్స్, ఆధార్‌కార్డు జిరా క్స్ పేపర్లతో వచ్చి వాటిని పొందాలని వారు సూచించారు. శామీర్‌పేట సొసైటీలో జరిగిన కార్యక్రమంలో ఎఓ రమేశ్, సొసైటీ సిఇఓ వి.నర్సింలు, రైతు నాయకులు అనిల్‌రెడ్డితో పాటు పలువురు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ షాప్‌లో దోపిడీ

**బషీరాబాద్, మే 17, ప్రభాతవార్త:**

బషీరాబాద్‌లోని ఎలక్ట్రానిక్ షాప్‌లో పలు వస్తువులు, నగదు చోరీ అయినట్లు గుర్తించిన షాపు యజమాని సందీప్ సుగంధి బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఎస్ఐ విద్యాచరణ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 15వ తేదిన సాయంత్రం వ్యాపారం ముగించుకొని ఇంటికి వెళ్లి, తిరిగి 17వ తేదినాడు ఉదయం షాప్ తెరవగా షాపులో వస్తువులు చెల్లాచెదురుగా పడి ఉండటాన్ని చూసి తన దుకాణంలో గుర్తు తెలియని వ్యక్తులు దూరి పలు వస్తువులు, నగదును అపహరించిన అనంతరం సిసి కెమెరాల తీగలు కత్తిరించి డివిఆర్ ను ఎత్తుకెళ్లినట్లు పోలీసుల ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్ఐ తెలిపారు.

# మురుగునీటి సమస్యను పరిష్కరించాలి

## సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శరత్



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

**సంగారెడ్డి బ్యూరో, మే 17, ప్రభాతవార్త:** జాతీయ రహదారి 65పై కంది గ్రామం నుండి ఓవర్‌ఫ్లో అవుతున్న మురుగునీటి సమస్యను పరిష్కరించాలని జిల్లాకలెక్టర్ డాక్టర్ శరత్ మున్సిపల్, పంచాయతీ అధికారులకు ఆదేశించారు. మంత్రి హరీష్‌రావు ఆదేశాల మేరకు బుధవారం కలెక్టర్ క్యాంపుకార్యాలయంలో కలెక్టర్ శరత్, రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ ఛైర్మన్ చింతా ప్రభాకర్, నేషనల్ హైవే అథారిటీ పిడి, మున్సిపల్, డిపిఓ, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, పబ్లిక్ హెల్త్, ఆర్డీఓ తదితరులతో జాతీయ రహదారిపై మురుగునీరుపారడం సమస్య పరిష్కారంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కంది గ్రామం నుండి జాతీయ రహదారిపైకి ఫ్లో అవుతున్న డ్రైనేజీ పరిశీలించి శ్మశానవాటిక దగ్గరగల నాలా వరకు జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపల్ కమిషనర్ సమన్వయ సహకారంతో తాత్కాలికంగా మురుగు కాలువ నిర్మాణాన్ని చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా జాతీయ రహదారి 65 వయా పోతిరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్, పిఎన్ఆర్ కాలనీ కమాన్ వద్ద ఓవర్ ఫ్లో అవుతున్న డ్రైనేజీని అరికట్టడానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్‌కు ఆదేశించారు. అందుకు ఆర్‌అండ్‌బి అధికారులు అనుమతి ఇవ్వాలని వారికి సూచించారు. నేషనల్ హైవే అథారిటి అనుమతితో బసవేశ్వర విగ్రహం నుండి పిఎన్ఆర్‌కాలనీ కమాన్ వరకు డ్రైనేజీ, రోడ్డు, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ ఛైర్మన్ చింత ప్రభాకర్, నేషనల్ హైవే అథారిటి పీడీ, జిల్లా పంచాయతీ అధికారి సురేష్‌మోహన్, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్, ఎల్ఎస్‌టి ప్రాజెక్టు మేనేజర్, పబ్లిక్‌హెల్త్ డీఈ, ఇరిగేషన్ ఈఈ, ఏఈలు, ఆర్‌అండ్‌బి ఈఈ, ఆర్డీఓ నగేష్ పాల్గొన్నారు.

**స్పష్టమైన ఓటరు జాబితాను రూపొందించాలి**

**సంగారెడ్డి బ్యూరో, మే 17, ప్రభాతవార్త:** స్పష్టమైన ఓటరు జాబితాను రూపొందించడానికి ఆయా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ ఈఆర్‌ఓ, ఏఈఆర్‌వోలకు సూచించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పటాన్‌చెరువు నియోజకవర్గ పరిధిలోని జిహెచ్ఎంసి ఏరియా ఓటర్ జాబితాను సంబంధించిన వివిధ అంశాలపై సంబంధిత ఆర్డీఓ, పటాన్‌చెరువు, ఆర్‌సి పురం తహశీల్దార్లతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భాంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒకే ఇంటి నంబర్‌లో ఆరు కన్నా ఎక్కువ ఓటర్లు నమోదైన ఇండ్లను ఫిజికల్‌గా పరిశీలించాలన్నారు. అదేవిధంగా ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే ఇంట్లో నివాసం ఉంటూ వేరు వేరు పోలింగ్ స్టేషన్లలో ఓటరుగా ఉన్న వారి జాబితాను సిద్దం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, సంగారెడ్డి ఆర్‌డిఓ నగేష్, పటాన్‌చెరువు, ఆర్‌సి పురం మండలాల తహశీల్దార్లు, జిల్లా ఎలక్షన్స్ సెల్ సూపరింటెండెంట్ మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

**గజ్వేల్, మే 17 (ప్రభాతవార్త):** గజ్వేల్–ప్రజ్ఞాపూర్ పట్టణ మాజీ యూత్ అధ్యక్షుడు దివంగత నేత లింగంయాదవ్ కూతురు వివాహం బుధవారం జరుగగా ఈవేడుకల్లో మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, పద్మశాలి సంఘం అధ్యక్షుడు తలకొక్కుల దుర్గాప్రసాద్, బిసిసెల్ ఉపాధ్యక్షుడు బిక్షపతియాదవ్, బిఆర్ఎస్ నాయకులు ఉదుగుల నవీన్, మర్రి స్వామిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## యువత చదువుతోపాటు ఆటల్లోనూ రాణించాలి

**పూడూరు. మే 17, ప్రభాతవార్త :** యువత చదువుతోపాటు ఆటల పట్ల ఆసక్తి చూపితే భవిష్యత్తులో మంచి గుర్తింపు వచ్చే అవకాశం ఉందని ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి పేర్కొన్నారు. పూడూరు మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం గత మూడు రోజులుగా నిర్వహించిన సిఎం క్రీడా కప్‌లో విజేతలుగా నిలిచిన మండ లంలోని వివిధ గ్రామాలకు చెందిన క్రీడాకారులకు బుధవారం మెమెంటోలతో పాటు ప్రశంసా పత్రాలను ఎంపిపి మల్లేశంతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలనుండే యువత మట్టిలో మాణిక్యాల్లా ఆటల్లో రాణించి దేశానికి ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులు ఎందరో ఉన్నారని గుర్తుచేశారు. ఆటల పోటీలలో ఓటమీ, గెలుపు సహజమని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి మేఘమాల, పూడూరు ఉప సర్పంచ్ రాజేందర్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ నర్సింహ్మారెడ్డి, పరిగి వ్యవసాయ మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్ ఎండి అజారుద్దీన్, మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, పలు పాఠశాలల ఉపాధ్యాయులు, కంకల్, పెద్ద ఉమ్మెంతాల్, పూడూరు, సోమన్‌గుర్తి, చీలాపూర్ తదితర గ్రామాలకు చెందిన గెలుపొందిన జట్లు, పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దేముల్ మండలంలో

**పెద్దేముల్, మే 17, ప్రభాతవార్త:** క్రీడలలో గెలుపు ఓటములు సహజమేనని యంపిపి టి.అనురాధరమేష్ అన్నారు. బుదవారం పెద్దేముల్ మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో నిర్వహించిన సిఎం కప్ క్రీడా పోటిల విజేతల బహుమతి ప్రధానోత్సవ కార్యాక్రమానికి యంపిపి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టి.అనురాధరమేష్ మాట్లాడుతూ క్రీడాకారులలో దాగియున్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిఎం కప్ క్రీడా పోటిలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. గెలిచిన విజేతలకు ప్రశంసా పత్రాలు, కప్ అందజేసారు. యంపిడిఓ లక్ష్మప్ప మాట్లాడుతూ ఖో ఖోలో విన్నర్ గా పెద్దేముల్, రన్నర్‌గా పెద్దేముల్, కబడ్డిలో విన్నర్‌గా కందనెల్లి, రన్నర్‌గా పెద్దే ముల్, వాలిబాల్‌లో విన్నర్‌గా మంబాపూర్ 1, రన్నర్‌గా మంబాపూర్ 2, బాలుర 100,400 మీటర్ల అథ్లెటిక్స్‌లో ప్రథమగా లక్షప్ప (బుద్దారం), ద్వితీయ పరశు రామ్ (పెద్దేముల్), తృతీయ జమీర్ (పెద్దేముల్), బాలికల విభాగంలో 100 మీట ర్లు దీపిక (పెద్దేముల్‌తాండా), రోహిత(పెద్దేముల్), విజేతలుగా నిలిచారని అన్నా రు. ఈ కార్యక్రమంలో డిప్యుటి తహసిల్దార్ మహేష్, ఆర్ఐ రాజిరెడ్డి, యంపిఓ షేక్ సుష్మా, పీఈటీలు రాధక్రిష్ణ, రాజశేఖర్‌రెడ్డి, గోపిక, ప్రమోద్, ప్రశాంత్, అంబదాస్, విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## దౌల్తాబాద్ మండలంలో

**దౌల్తాబాద్, మే 17 ( ప్రభాత వార్త ):** మండల కేంద్రంలో సీఎం కప్ 2023 క్రీడా పోటీలను బుధవారం ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం కేసీఆర్ సీఎం కప్ క్రీడాపోటీలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. క్రీడలతో మానసికోల్లాసంతో పాటు శారీరక ధారుఢ్యం కలుగుతుందన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను జిల్లా స్థాయిలో ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పటేల్ విజయ్‌కుమార్, జడ్పీటీసీ కోట్ల మహిపాల్, వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, సర్పంచ్ శిరీష రమేశ్, తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో తిరుమల స్వామి, ఎంపీవో రవీందర్, హెచ్ఎం ఉశన్న పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి కృషి చేద్దాం

**నందిగామ మే17, ప్రభాతవార్త :**

విద్యాభివృద్ధికి పార్టీలకతీతంగా అందరం కృషి చెద్దామని పది ఫలితాల్లో వెనకబడడంపై ఉపాధ్యాయులపై నిందలు వేయడం సరికాదని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన నందిగామ లో మన ఊరు –మన బడి పథకం నిధులతో నిర్మిస్తున్న ప్రాథమికోన్నత పాఠశాల అదనపు తరగతి గదులను సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డితో కలిసి పరిశీలించారు. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభమయ్యేలోపు పనులన్నీ పూర్తికావాలని కాంట్రాక్టర్ బిక్షపతికి సూచించారు. నందిగామ హైస్కూల్, ప్రైమరీ స్కూల్‌లలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ కృషి మరవలేనిదన్నారు. అన్ని హంగులతో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఈశ్వర్, విద్యాకమిటీ చైర్మన్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణ కోసం కరాటే నేర్పించాలి : సంతోష్

**శంషాబాద్ మే 17, ప్రభాతవార్త :**

శారీరక దారుఢ్యం కోసం ఆత్మరక్షణ కోసం చిన్నారి బాలబాలికలకు కరాటే లాంటి మార్షల్ ఆర్ట్స్‌లో తప్పనిసరిగా శిక్షణ ఇవ్వాలని నారాయణ కాలేజ్ కరస్పాండెంట్ సంతోష్ సూచించారు. శంషాబాద్‌కు చెందిన పలువురు విద్యార్థులు ఇటీవల హర్యానారాష్ట్రంలో జరిగిన పోటీలలో పాల్గొని మెడల్స్ సాధించిన సందర్భంగా శంషాబాద్ ఆర్.బినగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన విద్యార్థులను అభినందించారు. చిన్నారి విద్యార్థులకు ఆర్.బి నగర్‌లో శిక్షణ ఇస్తున్న మాస్టర్ భగవాన్ దాస్‌ను కూడా అభినందించారు. రాంగ్ ఎల్‌డు ఫోర్ ఆర్‌టి ఫెడరేషన్ ఛాంపియ న్‌షిప్ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులు హెత్విశ్రీ, హర్షిత్ జుబేర్‌లు గోల్‌నడ మెడల్ సాధించగా మురళీధర్, హర్షవర్దన్ లిఖిత్ విష్ణువర్ధన్ సిల్వర్ మెడల్స్ సాధించారు. గౌస్ మోహిత్ విశాల్ అవినాష్ బ్రౌన్ మెడల్ సొంతం చేసుకు న్నారు. హర్యానాలో సత్తాచాటిన ఈ విద్యార్థులను నారాయణ కాలేజ్ కరస్పాండెంట్ సంతోష్‌తో పాటు ఆర్‌బి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎల్గని నరేందర్ గౌడ్, బుచ్చిరెడ్డి, పాండురంగారెడ్డి, తదితరులు అభినందించారు. బస్తీవాసులు తమ పిల్లల ను కరాటే క్లాసులకు పంపించి వారిలో మానసిక ధైర్యాన్ని నింపాలని సూచించారు.

## మోత్కుపల్లిలో ముగిసిన 'కంటివెలుగు'

**కోట్‌పల్లి, మే 17, ప్రభాతవార్త :**

కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో గత వారం రోజుల కిందట కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈనెల 8 నుంచి 17 వరకు గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచు పి.పాండురంగారెడ్డి మాట్లాడుతూ. సిఎం కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. కంటి వెలుగు పథకం భారతదేశంలో ఎక్క డా లేదన్నారు. బిజెపి పరిపాలించే రాష్ట్రాలలో ఎక్కడ లేని పథకాలు మన తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయన్నారు. కంటి చూపు సమస్యను నిర్లక్ష్యం చేయొద్దన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమానికి వచ్చి కంటి పరీక్ష చెయించుకున్నారన్నారు, కంటి చూపు తక్కువ ఉన్నవారికి పరీక్షలు నిర్వహించి కళ్ళజోడును అందించడమే కాకుం డా అవసరమయ్యే వారికి శాస్త్ర చికిత్సలు కోరకు సంబంధిత ఆసుపత్రులకు రెఫర్ చేయ డం జరిగిందన్నారు, ఈ సువర్ణ అవకాశాన్ని గ్రామ ప్రజలందరు సద్వినియోగం చేసుకు న్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచు సురేష్, డాక్టర్లు పూజ, రవిందర్‌రెడ్డి, ఏఎన్‌యం నర్సమ్మ, సిబ్బంది రహిమాన్, భరత్, ఆశావర్కర్లు రత్నమ్మ, వినోధ, కార్‌బార్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూరితోనే ముందుకు సాగాలి:ఎంపిపి

**కీసర, మే 17, ప్రభాతవార్త :**

ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితోనే ముందుకు సాగాలని మండల ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. బుదవారం కీసర మండలంలోని కీసరగుట్ట గురుకుల పాఠశాల ఆవరణలో గత మూడు రోజులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల శాఖ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న సీఎం కప్ 2023 మండల స్దాయి క్రీడా పోటీలలో గెలిచిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించడంతో పాటు వారి నైపుణ్యాన్ని వెలికితీయాలనే ఉద్దేశంతో సీఎం కప్ 2023 కార్య క్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ముందుగా మండల స్దాయిలో మూడు రోజు ల పాటు అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, వాలిబాల్ తదితర అంశాల్లో పోటీలు నిర్వహించామన్నారు. మండల స్దాయిలో గెలుపొందిన జట్లను జిల్లా పోటీలకు ఎంపిక చేస్తారన్నారు. అక్కడ ప్రతిభ చూపితే రాష్ట్ర స్దాయిలో అవకాశం కల్పిస్తారని వెల్లడించారు. గ్రామీణ క్రీడాకారులకు వారి ప్రతిభ ప్రదర్శించేందుకు సీఎం కప్ చక్కటి వేదిక అవుతుందని అన్నారు. క్రీడా కారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్ర స్దాయిలో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి సత్తిరెడ్డి పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన సదస్సులు

**దౌల్తాబాద్, మే 17 ( ప్రభాతవార్త ):**

బాల్య వివాహాల నిర్మూలన కోసం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ఎంపీడీ వో కార్యాలయంలో బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులతో అవగాహన సదస్సు నిర్వహించా రు. బాల్య వివాహాల నిర్మూలన కోసం ప్రజల్లో చైతన్య పర్చే కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పటేల్ విజయ్‌కుమార్, వైస్ ఎంపీ పీ మహిపాల్‌రెడ్డి, జడ్పీటీసీ కోట్ల మహిపాల్, సీడీపీవో జయరాంనా యక్, డిప్యూటీ తహసీల్దార్ చాంద్‌పాష, హెడ్ కానిస్టేబుల్ దేవదాస్, ఏపీ యం సాయ న్న, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ధనలక్ష్మీ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రంధాలయాల అభివృద్ధి

**కీసర, మే17, ప్రభాతవార్త:**

బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే గ్రంధాలయాలను అభివృద్ధి చేయడం జరుగుతుం దని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన కీసరలోని భవానీ రామలింగేశ్వరస్వామి కాలనీలో గ్రంధాలయ నిధులు నుండి 1 కోటి రూపాయలతో గ్రంధాలయ భవనం నిర్మాణం పనులకు బుదవారం శంకుస్దా పన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని మండలాలలో నూతన గ్రంధాలయ భవనాలు నిర్మించడం జరుగుతుందన్నారు. గ్రంధాలయాలలో పేద విద్యార్దులు చదువుకుని దేశానికి సేవ చేయాలన్నారు. గత ప్రభుత్వాలు గ్రంధాలయాల గురించి పట్టించుకోలేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే గ్రంధాలయాల అభివృద్ధికి నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. గ్రంధాలయాలు దేవాలయాలతోటి సమానమని గ్రామాల లో ఒక్క గ్రంధాలయం నిర్మించుకుంటే దేవాలయాన్ని నిర్మించుకున్నట్లే అన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాలతో జిల్లాలోని అన్ని మండలాల్లో నూతన గ్రంధాలయాలను నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్ద చైర్మన్ దయాకర్‌రెడ్డి, జడ్పి వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్, ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ, సర్పంచ్ నాయకపు మాధు రి, ఎంపిటిసి తటాకం నారాయణశర్మ, మండల పార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధాక ర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ తటాకం లక్ష్మణ్‌శర్మ, వార్డు సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నూతన గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన చేసిన మంత్రి మల్లారెడ్డి

## రాత్రి సమయం విధులలో అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా ఎస్పీ కోటిరెడ్డి**

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

రాత్రి సమయం విధులలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం జిల్లా ఎస్పీ కోటిరెడ్డి జిల్లా పోలీస్ అధికారులందరితో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎస్పీ క్రైమ్ రివ్యూ, కోర్ట్ మానిటరింగ్ సిస్టమ్, ఫంక్షనల్ వర్టికల్, సిడి ఫైల్స్, రోడ్డు ప్రమాదాలు, తదితర అంశాలపై వెర్టికల్స్ గురించి సమీక్షా చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముందుగా జిల్లాలో నమోదు అయిన కేసులు మరియు పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.... రాత్రి సమయంలో విధులలో ఉండే పోలీస్ అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, రాత్రి సమయంలో పోలీస్ అధికారులు అకస్మాత్తుగా వెహికిల్ చెకింగ్‌లు, పెట్రోలింగ్‌లు నిర్వహించి పత్రాలు లేని వాహనాలను సీజ్ చేయాలని పెండింగ్‌లో ఉన్నటువంటి కేసులను డిఎస్పీ, ఇన్స్‌పెక్టర్ స్థాయి అధికారులు దృష్టి సారించి వాటిని వెంటనే పూర్తి అయ్యే విధంగా సహకరించాలని యాక్సిడెంట్‌లపైనా ప్రత్యేకమైన దృష్టి పెట్టి రోడ్డు యాక్సిడెంట్‌ల నుండి ప్రజల ప్రాణాలు అంగవైకల్యం కాకుండా కాపాడాలి. ప్రతి పోలీస్‌స్టేషన్‌లో కళాజాత బృందం అధికారులతో ప్రజలలో అవగాహ న కల్పించాలని, అక్రమ ఇసుక, గుట్కా మరియు పిడిఎస్ రైస్‌ను అరికట్టాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి డిఎస్పీ కరుణా సాగర్ రెడ్డి, వికారాబాద్ డిఎస్పీ సత్యనారాయణ, తాండూ రు డిఎస్పీ శేఖర్, జిల్లా ఇన్స్‌పెక్టర్ అధికారులు, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ అధికారులు, పోలీస్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదం

**-డిప్యూటీ తహసీల్దార్ మహేష్**

**పెద్దేముల్, మే 17, ప్రభాతవార్త:** ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలుదోహదం చేస్తాయని డిప్యూటి తహసిల్దార్ మహేష్ అన్నారు. జిల్లా కలెక్టర్ నారాయన్‌రెడ్డి ఆదేశాల మేరకు బుదవారం పెద్దేముల్ మండలం కేంద్రంలోని తహసిల్దార్ కా ర్యాలయంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీటి మహేష్ మాట్లాడుతూ ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని నిత్యం తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తాగునీటిని వృథా చేయకుండా చలివేంద్రాన్ని సద్వినియో గం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ రాజురెడ్డి, నాగులపల్లి రాంరెడ్డి, విఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**చౌడపూర్ మే17, ప్రభాతవార్త :**

రైతన్నల కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వరి కొనుగో లు కేంద్రాలలోనే రైతులు పండించిన ధాన్యాన్ని అమ్మాలని జడ్పిటిసి రాందాస్ అన్నారు. దళారీలతో మోసపోకుండా, ప్రభుత్వమే ధాన్యాన్ని కొంటూ, గిట్టుబాటు ధర కల్పిస్తుందని రైతులు ఈ సేవలను వినియోగించుకోవాలని రాందాస్ తెలిపారు. బుధ వారం మండల కేంద్రంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, స్థానిక సర్పంచ్ రంగారెడ్డి, వీరాపూర్ సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి, పాల నర్సింలు, కృష్ణయ్య, శివకుమార్, యాదయ్య, రమేష్, సొసైటి సీఈఓ బుక్కారెడ్డి, సిబ్బంది, హలీమ్, మురళీ, మల్లికార్జున్ , అజయ్, రైతులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్యే మహేష్ రెడ్డి విరాళం

**చౌడపూర్ మే17, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని మొగుళ్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేయబో తున్న అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు పరిగి ఎమ్మెల్యే మహేష్ రెడ్డి 50వేల రూపాయలు విరాళం అందించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పరిగి అశోక్, మొగుళ్లపల్లి రైతు సమన్వయ కమిటీ చైర్మన్ మొగులయ్య, గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బాలకిష్టయ్య, వెంకటయ్య, రమేష్, రాజు, ప్రధాన కార్యదర్శి కోస్గి కుమార్, సంయుక్త కార్యదర్శి మహే ష్, రవి, పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

**కీసర, మే 17, ప్రభాతవార్త:**

గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. బుదవారం చీర్యాల గ్రామంలోని కీసర వైపు గల ఆర్‌అండ్‌బి రోడ్డు నుండి ఈడెన్ గార్డెన్ వరకు సిడిపి, గ్రామ పంచాయతీ నిధులు 6 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్దాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధి పనులు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నైనా నిధులు కేటాయించడం జరుగుతుందన్నా రు. గ్రామ ప్రజలు, వార్డు సభ్యులు గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్, ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ, సర్పంచ్ తుంగ ధర్మేందర్, వార్డు సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## నేడు మండలానికి ఎమ్మెల్యే రాక

**కోట్‌పల్లి, మే 17, ప్రభాతవార్త;**

నేడు వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు అనంద్ కోట్‌పల్లి మండల పరిధిలోని పలు అభివృద్ధి పనులపై శంకుస్థాపన చేయనున్నట్లు కోట్‌పల్లి మండల బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుందరి అనిల్ తెలిపారు. ఇందులో ఉదయం 7గంటలకు బీరోల్, 8 గంటలకు నాగసాన్‌పల్లి, 8;30కి, నాగసాన్ పల్లి తాండ, 9, గంటలకు మోత్కుపల్లి 10, గంటలకు బార్వాద్‌తాండ, 10.30 గంటలకు బార్వాద్ మద్దుల్‌తాండ, 11, గంటలకు బార్వాద్, 12, గంటలకు ఎన్కెపల్లిల్లో పర్యటిస్తారన్నారు, ఈకార్యక్రమానికి ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఉమాదేవి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు అందరు సకాలంలో హాజరు కావలని వారు పేర్కొన్నారు.

## పేదలను ఆదుకోవడమే బిజెపి లక్ష్యం

**కుల్కచర్ల మే 17, ప్రభాతవార్త :**

పేదలను ఆదుకునేది కేవలం బిజెపి ప్రభుత్వమేనని కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారుతి కిరణ్ భూనేటి అన్నారు. బుదవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిదిలోని రాంపూర్ గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు గాదె మహిపాల్ ఆద్వర్యంలో అనారోగ్యంతో భాదపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల్కచర్ల మండల పరిదిలోని రాంపూర్ గ్రామంలో హార్ట్ ఎటాక్‌తో బాధపడుతున్న చాపల అలవేలు ముదిరాజ్ కుటుంబానికి ఆయన అందుబాటులో లేకపోయినా అనుచరుల ద్వార రూ. 5000 ఆర్థిక సహాయం అందజేస్తూ అతని కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. సహాయం అనేది పబ్లిసి టికి దూరంగా ఉండాలని చాలా మంది తమ తమ స్వప్రయోజనాల కోసం ఆరాటపడుతున్నారని నిజమైన నిరుపేదలకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందని రైతులకు, పేదలకు మంచిరోజులు వస్తాయని అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని వివిద శుభకార్యాలలో ఆయన పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో బిజెవైఎం మండల అద్యక్షుడు గడుసు మహిపాల్, బిజెపి నాయకులు రాంపూర్ రామకృష్ణ, బూత్ అద్యక్షులు పురుషోత్తం, శ్రీశైలం, ఇప్పపల్లి వెంకటయ్య, మెరుగు రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వసతి గృహాలు ప్రారంభం

**శంషాబాద్ మే 17, ప్రభాతవార్త :** మండలంలోని ఘన్సీ మియా గూడ గ్రామంలోని శ్రీరేణుక ఎల్లమ్మతల్లి దేవాలయ ఆవరణలో నూతనంగా నిర్మించిన వసతి గృహాలను దాత కొత్తూరు శ్రీదేవి సత్యనారాయ ణ గుప్తా, దేవాలయ కమిటీ చైర్మన్ గుగ్గిళ్ల రామనాథ్ ముదిరాజ్‌తో కలిసి బుధవారం ప్రారంభించారు. అమ్మవారి ఆలయం ఆవరణలో భక్తులు వంటలు చేసుకోవడానికి బస చేయడానికి వీలుగా దాదాపు 40లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన షెడ్డును లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం వాస్తు పూజ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని శ్రీదేవి సత్యనారాయణ గుప్తా దంపతులు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. చైర్మన్ రామనాథ్‌ముదిరాజ్ మాట్లాడుతూ...ఆలయ అభివృద్ధికి ముందుకు వచ్చిన దాతలను శాలువా పూలమాలతో సన్మానించి ప్రత్యేక పూజలుచేయించడం జరిగిందన్నారు. విశాల హృదయంతో ఆలయ అభివృద్ధికి సహ కరిస్తున్న వారి ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో వెంకన్న స్థానిక సర్పంచ్ దేవిక జగన్ గౌడ్, ఎంపిటిసి సభ్యుడు పూసల పాటి యాదయ్య గౌడ్ , ధర్మకర్తల మండలి సభ్యులు , జిల్లా వెంకటేష్ ముదిరాజ్ మంచర్ల రాంబాబు కుమ్మరి అనిత వెంకటేష్, తోక మహేందర్ గౌడ్, బండారి యాదయ్య, ఆలయ ప్రధాన పూజారి వైదిక రత్న పగుడాల శ్రీశైలం, పూజారి మల్లిఖార్జున్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గోపాలస్వామి

## వివోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**మిరుదొడ్డి, మే 17, ప్రభాతవార్త :** ఐకెపి వివోఎల సెల్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాల స్వామి అన్నారు. బుధవారం మిరుదొడ్డి మండలంలో వివోఎలు చేపట్టిన సమ్మె బుధవారంతో 8వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన వివోఎలకు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. వివోఎలకు నెలకు రూ.26 వేల వేతనం, రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, సెల్ఫ్ నుంచి వివోఎలకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. అర్హులైన వివోఎలను సీసీలుగా గుర్తించి పదోన్నతి కల్పించాలని కోరారు. మహిళా గ్రూపులకు రీవలింగ్ ఫండ్ ఇచ్చి వడ్డీలేని రుణాలు అందించాలన్నారు. ఎస్ఎస్‌జి, వివో లైవ్ సమావేశం రద్దు చేయాలన్నారు. సమ్మెలో వివోఎలు యమునా, మంగమ్మ,పద్మ, శ్యామల, సుమలత, లక్ష్మీ, లావణ్య, స్వప్న, సిద్దిరాములు, భూపాల్, శోభ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు తెచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేస్తాం

### ఎఎంసి చైర్మన్ రాగుల సారయ్య



ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎఎంసి చైర్మన్, పాలక వర్గం సభ్యులు

**నంగునూర్, మే 17, ప్రభాతవార్త :** కొనుగోలు కేంద్రాలకు రైతులు తెచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించడం జరుగుతుందని ఎఎంసి చైర్మన్ రాగుల సారయ్య అన్నారు. నంగునూర్ ఎఎంసి పాలకవర్గం సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పండించిన ప్రతి వరి గింజను మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. మండలంలో ఒక వెయ్యి 35 మంది నుంచి 41748 క్వింటాల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని చెప్పారు. 48 గంటల్లో రైతుల ఖాతాలలో డబ్బులు జమచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తిప్పని నాగేంద్రం, పిఎసిఎస్ చైర్మన్ కోల రమేష్‌గౌడ్, మైపాల్‌రెడ్డి, సర్పంచ్ డాకురి కనకవ్వ, కార్యదర్శి వెంకటయ్య, దువ్వల మల్లయ్య, పాలకవర్గం సభ్యులు బూసిరెడ్డి నరోత_ంరెడ్డి, పల్లపురెడ్డి మోహన్‌రెడ్డి, రేకులపల్లి వెంకట్‌రెడ్డి, బండి మల్లేశం, మూల లక్ష్మారెడ్డి, ఎనగందుల రవి, బుక్యా కమలమ్మ, మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన బాలభాస్కర్‌కు ఘన సన్మానం



బాల భాస్కర్‌ను సన్మానిస్తున్న నిమ్మ మహేందర్‌రెడ్డి, గ్రామస్థులు

**చేర్యాల, మే 16, ప్రభాతవార్త :** మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు డాక్టర్ మలిపెద్ది బాలభాస్కర్ ఉస్మానియా యూనివర్శిటీ నుంచి డాక్టరేట్ పొందారు. డాక్టరేట్ పట్టా పొందిన బాల భాస్కర్ తల్లిదండ్రులను కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు నిమ్మ మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిమ్మ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాంపూర్ గ్రామంలో మొదటివ్యక్తిగా బాలభాస్కర్ డాక్టరేట్ పొందడం సంతోషంగా ఉందన్నారు.యువకులు బాలభాస్కర్‌ను అదర్శంగా తీసుకొని తల్లిదండ్రుల అశలు,కలలను సహకారం చేయాలన్నారు. కార్యక్రమంలో నిమ్మ రాజీవర్ధన్ రెడ్డి, నిమ్మ లక్ష్మరెడ్డి, జర్నలిస్టు గణేష్, తివారి తదితరులు ఉన్నారు.

## బదిలీపై వెళుతున్న మేనేజర్లకు సన్మానం



బదిలీ అయిన మేనేజర్లను సన్మానిస్తున్న డాక్టర్ సుబ్రమణ్యం

**శివ్వంపేట, మే 17 ప్రభాతవార్త:** మండల పరిధిలోని దొంతి గ్రామంలో గల యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో బదిలీపై వెళ్తున్న మేనేజర్ అనిల్, అసిస్టెంట్ మేనేజర్ రేణుకలను ప్రముఖ వైద్యులు, బాలానగర్ లయన్స్ క్లబ్ ఆఫ్ ఇలైట్ ప్రెసిడెంట్ డాక్టర్ వి.సుబ్రమణ్యం ఘనంగా వారిని సన్మానించి వారు బ్యాంకు పరిధిలోని గ్రామాలకు అందించిన సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి సత్యనారాయణ, యువ నాయకులు తాటి పవన్‌కుమార్ గుప్త, వంజరి రాహుల్, ప్రభాకర్, సుక్క శ్రీనివాస్, ఉపాధ్యాయులు సాయిబాబా తదితరులు ఉన్నారు.

## పేదింటి ఆడబిడ్డ వివాహానికి పుస్తెలు మెట్టెలు అందజేత

**కొల్చారం, మే 17 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన బ్యాగరి బుజ్జమ్మ,శాఖయ్య దంపతుల కుమార్తె మొగులమ్మ వివాహానికి బీజేపీ నేత రఘువీరారెడ్డి పుస్తెలు, మెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పల్వాంచ రాజేందర్‌గౌడ్,ఉపాధ్యక్షుడు రాజుగారి కృష్ణ, జిల్లా ఐటీసెల్ కన్వీనర్ భాస్కర, నర్సాపూర్ ఐటీ సెల్ కన్వీనర్ చక్రధర్‌గౌడ్, కోకన్వీనర్ దుర్గాప్రసాద్‌గౌడ్, మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఖలీల్, సంజీవులు, సమీర్ పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకే సిఎం కప్ పోటీలు : ఎంపిపి

**పెద్దశంకరంపేట, మే 17 ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లోని ప్రతిభను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్రీడా పోటీలను నిర్వహిస్తుందని ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో మండలస్థాయి క్రీడాపోటీల్లో గెలుపొందిన జట్లకు బహుమతులను అందచేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ జంగం శ్రీనివాస్ మాట్లా డుతూ యువతకు జీవితంలో చదువు ఎంత ముఖ్యమో క్రీడలూ అంతే ముఖ్యమన్నారు. సరైన సహకారం అందిస్తే గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసే అవకాశం ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహిచేందుకే రాష్ట్ర వ్యాప్తంగా సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో రఫీక్ ఉన్నీసా, ఎంపీటీసీలు వీణసుభాష్‌గౌడ్, స్వప్నరాజేష్, సర్పంచులు కుంట్ల రాములు, అనంతరావు, ప్రధానోపాధ్యాయులు రామచంద్రాచిరి, పీఈటీలు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతుల ప్రదానోత్సవంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

# అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

### శివ్వంపేట గ్రామ సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్



మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్

**శివ్వంపేట, మే 17 ప్రభాతవార్త:** శివ్వంపేట గ్రామ పంచాయతీని ప్రతి ఒక్కరి సహకారంతో మరింత అభివృద్ధి పరిచానని సర్పంచి పత్రాల శ్రీనివాస్‌గౌడ్ బుధవారం మాట్లాడుతూ తెలిపారు. ఆదర్శ పంచాయతీగా మార్చాలనే లక్ష్యంతో నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, జెడ్పీటీసీ పబ్బా మహేష్‌గుప్త,అధికారుల సహకారంతో అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. వివిధ వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు అధునాతనంగా బస్టాండ్ నిర్మాణం చేపట్టామని ఆయన గుర్తు చేశారు. స్థానికుల అవసరాల కోసం ఆదర్శంగా మార్కెట్ యార్డు నిర్మాణం చేపట్టామని చెప్పారు. గ్రామ పంచాయతీ పరిధిలోని 90 శాతం ఎల్ఈడీ బల్బులు అమర్చినట్లు సర్పంచి తెలిపారు. పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ డ్రైనేజీ పనులను ఎప్పటికప్పుడు పంచాయతీ కార్మికులచే శుభ్రం చేయిస్తున్నామని తెలిపారు. వార్డు సభ్యులతో కలిసి గ్రామంలో తిరుగుతూ సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. కొందరు కావాలని బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నారని సర్పంచి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. అందరి సహకారం తమకు ఉందని, అందరినీ కలుపుకొని శివ్వంపేటను అభివృద్ధి చేస్తామన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎపిఎం మహిపాల్

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

**చిన్నకోడూరు, మే 17, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్దకోడూరు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిడి రవీందర్, ఎపిఎం మహిపాల్ బుధవారం సందర్శించారు. రికార్డులను తనిఖీ చేశారు. రైతులు అధార్‌కార్డు, బ్యాంక్ ఖాతా, సాగు ధృవీకరణ పత్రం, పట్టా పాస్ బుక్‌లు తీసుకుని రావాలన్నారు. మండలంలోని 13 ఐకెపి కేంద్రాల ద్వారా 27129 క్వింటాళ్ల ధాన్యం 558 మంది రైతులు 84 లారీలు ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకరావాలన్నారు.తూకం వేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలన్నారు. కార్యక్రమంలో సీసీ శ్రీనివాస్‌రెడ్డి, వివోఎలు తార, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, వైద్యసిబ్బందికి సన్మానం



సన్మానిస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ కడవెర్గు రాజనర్సు తదితరులు

**సిద్దిపేట రూరల్, మే 17, ప్రభాతవార్త:** కరోనా కష్టకాలంలో అంగన్‌వాటీ టీచర్లు, ఆయాలు, వైద్య సిబ్బంది అందించిన సేవలు మరవలేనివని మున్సిపల్ మాజీ చైర్మన్ కడవెర్గు రాజనర్సు అన్నారు. జిల్లా కేంద్రంలోని లయన్స్ క్లబ్‌లో ఆర్ట్ ఆఫ్ గివింగ్ డే వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పిఎల్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, ఎఎన్ఎంలను శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్‌పిఎల్ స్థాపించిన నాటి నుంచి నేటీ వరకు వినోద్ మోదాని అనేక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ఎస్‌పిఎల్ అధ్యక్షులు వినోద్‌మోదాని, కౌన్సిలర్ గ్యాదరి రవీందర్, కౌన్సిలర్ కవేరి అంజి, బిఆర్ఎస్ నాయకులు అడ్డగట్ల శేఖర్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్‌పిఎల్ ప్రతినిధులు సిద్దులు, అకుల పాండురంగం, బి.ఎల్.శ్రీనివాస్, కుమార్, శ్రీధర్, జోజి, గొట్టిపర్తి సురేందర్‌గౌడ్, అశోక్, సర్వర్, అంబిక శ్రీనివాస్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నేడు దివ్యాంగులకు పాస్‌ల పంపిణీ

**కొల్చారం, మే 17 ప్రభాతవార్త:** మండల పరిధిలోని సంగాయిపేట గ్రామంలో గురువారం గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద ఆర్టీసీ మెదక్ డిపో ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచితంగా బస్ పాస్‌లు పంపిణీ చేయడం జరుగుతుంది. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఈ శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## పుస్తెలు, మెట్టెల వితరణ

**చిన్నశంకరంపేట, మే 17, ప్రభాతవార్త:** మండల పరిధి టీ మాందాపూర్ తండాకు చెందిన పీరిబాయ్,పరశురాం నాయక్‌ల కూతురు వినోదల వివాహం బుధవారం జరుగగా టీపీసీసీ కార్యదర్శి మ్యాడం బాలక్రిష్ణ పుస్తె మట్టెలను పంపగా ఎంపీటీసీ సభ్యుడు ప్రసాద్‌గౌడ్,సిద్దాగౌడ్‌లు వారికి అందించారు. అలాగే ఎస్ కొండాపూర్‌కు చెందిన శారద,నాగరాజుల కూతురు భవాని వివాహనికి మైనంపల్లి స్వచ్ఛంద సంస్థ చైర్మన్ మైనంపల్లి రోహిత్ పుస్తె మట్టెలను పంపగా సర్పంచి రాజిరెడ్డి, సత్యగౌడ్,వెంకట్‌లు అందించారు.

## అంధత్వ నివారణకే 'కంటివెలుగు' : ఎమ్మెల్సీ



ఎమ్మెల్సీ యాదవరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

**జగదేవ్‌పూర్, మే 17 (ప్రభాతవార్త):** రాష్ట్రంలో అంధత్వ నిర్మూలనకై సిఎం కెసిఆర్ కంటివెలుగు కార్యక్రమాన్ని చేపట్టారని మెదక్ ఎమ్మెల్సీ యాదవరెడ్డి అన్నారు. బుధవారం మునిగడప గ్రామంలో కంటివెలుగు శిబిరాన్ని ఎంపిపి బాలేషంగౌడ్, సర్పంచ్ బాల్‌లక్ష్మిఅయిలయ్య, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు కారింగుల కిరణ్‌గౌడ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగులో 18 సంవత్సరాలు పైబడిన వారందరికీ కంటి పరీక్షలు నిర్వహించి అర్హులైన వారికి అద్దాలను పంపిణీ చేయడంతో పాటు ఆపరేషన్ అవసరమున్న వారికి ఉచితంగా చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం సర్పంచ్, ఎంపిటిసి ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎంపిపి బాలేషంగౌడ్‌లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కుక్కల లావణ్యమల్లేశం, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, పీర్లపల్లి సర్పంచ్ యాదవరెడ్డి, చాట్లపల్లి ఉపసర్పంచ్ సయ్యద్‌అజాం, బిఆర్ఎస్ గ్రామఅధ్యక్షుడు సుధాకర్, నాయకులు బాలకిషన్, మల్లేశం, పంచాయతీ కార్యదర్శి పల్లె తిరుపతి పాల్గొన్నారు.

## మండల స్థాయిలో విజయం సాధించిన క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకం : తుమ్మల కనకయ్యముదిరాజ్

**మర్కుక్, మే 17 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలో రెండు రోజులుగా నిర్వహించిన మండలస్థాయి సిఎంకప్ క్రీడల్లో విజయం సాధించిన భవానందపూర్, శివారువెంకటాపూర్ గ్రామాల క్రీడాకారులకు బిఆర్ఎస్ నాయకులు తుమ్మల కనకయ్యముదిరాజ్ రూ.5వేల చొప్పున రూ.10వేల నగదు ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించాలని సూచించారు. క్రీడాకారులకు ఎల్లప్పుడూ నావంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మంజుల నర్సింలు, క్రీడాకారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

## నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

**అల్లాదుర్గం, మే 17 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు నకిలీ విత్తనాలను, ఎరువులను, నాసిరకం పురుగుల మందులను అమ్ముతూ రైతులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అల్లాదుర్గం ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం అల్లాదుర్గంలోని రైతువేదికలో డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేసి బిల్లులు తీసుకోవాలన్నారు. డీలర్లు నకిలీ విత్తనాలు గడువు, తేదీ ముగిసిన విత్తనాలు, హెచ్‌టీ పత్తి విత్తనాలు, గైఫోసైట్ గడ్డిమందు అమ్మవద్దని సూచించారు. లైసెన్స్ లేకుండా విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్టాక్ రిజిష్టర్, బిల్‌బుక్ నిర్వహణ ఎప్పటికప్పుడు చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రాజేష్‌కుమార్, వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన సిఎం కప్ క్రీడా పోటీలు



ప్రశంసా పత్రాలతో గెలుపొందిన క్రీడాకారులు

**కొల్చారం, మే 17 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడు రోజులుగా జరుగుతున్న సీఎం కప్ క్రీడా పోటీలు బుధవారంతో ముగిశాయి. గెలుపొందిన విజేతలకు వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, శ్రీధర్‌రెడ్డి మెమెంటోలు, ప్రశాంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పేద బిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం

**పెద్దశంకరంపేట, మే 17 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన అప్సర బేగం మనవరాలి వివాహానికి విగ్రం రామాగౌడ్ పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్టు చైర్మన్, మాజీ కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు విగ్రం శ్రీనివాస్‌గౌడ్ బుధవారం ఆర్థిక సహాయం అందించి కుటుంబంలో సభ్యునిగా అండగా నిలిచారు. ఈ సందర్భంగా విగ్రం శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ పేదలకు సేవ చేస్తున్నందుకు మనసుకు తృప్తిగా ఉందన్నారు. ఆయనతో పాటు మహంకాళి కృష్ణమూర్తి, యాదుల్ ఉన్నారు.

## సిఈఐఆర్ ద్వారా స్వాధీనం చేసుకున్న ఫోన్ బాధితుడికి అప్పగింత

**కోహేడ, మే 17, ప్రభాతవార్త :** పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను సీఈఐఆర్ ద్వారా గుర్తించి బాధితుడికి పోలీసులు బుధవారం అప్పగించారు. మండల పరిధిలోని వింజపల్లి గ్రామానికి చెందిన బుర్ర పార్థసారధి రియల్ మీ సీ3 మొబైల్ ఫోన్ ఈనెల 10న పోగొట్టుకున్నాడు. ఈ క్రమంలో ఐఎంఈఐ నంబర్‌ను ఎంటర్ చేసి బ్లాక్ చేశాడు. వెంటనే ఫోన్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోవడంతో ఈ వెబ్‌సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం కోహేడ పోలీసులకు చేరింది. సమాచారం అందుకున్న పోలీసులు ఫోన్ దొరికిన వ్యక్తి నుంచి స్వాధీనం చేసుకుని పోగొట్టుకున్న వ్యక్తికి కోహేడ ఎస్ఐ నరేందర్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్, కానిస్టేబుల్ రమేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## నాసిరకం విత్తనాలు అమ్మితే చర్యలు : ఎస్ఐ



చిన్నశంకరంపేటలో అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ పోచయ్య

**చిన్నశంకరంపేట, మే 17, ప్రభాతవార్త:** నాసిరకం విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తిసుకుంటామని ఎస్ఐ పోచయ్య హెచ్చరించారు. బుధవారం చిన్నశంకరంపేటలో రైతులకు,విత్తనాల దుకాణాల యజమానులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన వ్యవసాయాధికారి లక్ష్మీప్రవీణ్‌తో కలిసి పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అనుమతించిన విత్తనాలనే రైతులకు అందించాలని, తప్పనిసరిగా రసీదు ఇవ్వాలన్నారు. విత్తనాల వివరాలను రికార్డులో పొందుపర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శ్రీనివాస్, వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతుల అందజేత

**చిన్నశంకరంపేట, మే 17, ప్రభాతవార్త:** పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సీఎం కప్ 2023 ఆటలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందించినట్లు ఎంపీడీవో ప్రవీణ్ తెలిపారు. వాలీబాల్ ఆటలో సంగాయపల్లి, కబడ్డీలో కామారంతండా, ఖోఖోలో ఎస్.కొండాపూర్‌లు మొదటి స్థానంలో నిలిచాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచి రాజిరెడ్డి, నాయకులు గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చిన్నశంకరంపేటలో విజేతలకు బహుమతులను అందిస్తున్న ఎంపీడీవో ప్రవీణ్,సర్పంచి రాజిరెడ్డి



బొడ్డు భిక్షపతిని సన్మానిస్తున్న జెడ్పీటీసీ మహేష్‌గుప్త

## పద్మశాలి సంఘం అధ్యక్షుడికి సన్మానం

**శివ్వంపేట, మే 17 ప్రభాతవార్త:** పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడిగా నియమితులైన బొడ్డు భిక్షపతిని స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం జెడ్పీటీసీ పబ్బా మహేష్‌గుప్త ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి సంఘానికి తన వంతు సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచి శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచి ఆర్.పద్మ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం...**

శివ్వంపేటకు చెందిన చింతకింది నర్సింలు ఇంటి పైకప్పు రేకుల ఏర్పాటు కోసం రూ. 5 వేల మహేష్‌గుప్త అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో దావూద్, పోచాగౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ బొద్దుల భిక్షపతి, ఖదీర్ ఉన్నారు.

**పేద విద్యార్థినికి చేయూత...**

శివ్వంపేటకు చెందిన దొడ్లె అంజమ్మ కూతురు రమ్య ఇంటర్ ద్వితీయ పరీక్షా ఫలితాల్లో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. ఈ సందర్భంగా మహేష్‌గుప్త విద్యార్థిని రమ్యను సన్మానించి రూ. 5 వేల నగదు ప్రోత్సాహకం అందించారు. రమ్య పై చదువుల నిమిత్తం అవసరమయ్యే విధంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచి శ్రీనివాస్‌గౌడ్, వార్డు సభ్యులు వంజరి కొండల్, పోచాగౌడ్, కె.లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

## ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**చిన్నకోడూరు, మే 17, ప్రభాతవార్త :** పేద యువత ఉద్యోగాలు, ఉపాధి పొందడానికి అవసరమైన శిక్షణను అందించాలనే లక్ష్యంతోనే ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని కెఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్‌రావు అన్నారు. చిన్నకోడూరులో బుధవారం కెఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా అందిచనున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కొన్నేళ్లుగా కెఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాలను యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి, సాయన్నగౌడ్, కాముని హరి, రమేష్, శ్రీనివాస్, ప్రభాకర్, సురేందర్, ఎజాజ్‌పటేల్, రాజిరెడ్డి, భాస్కర్, రాజేష్, అఖిల్, రంజిత్,గిరి, సురేష్, అశోక్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## వీవోఏల సమస్యలు పరిష్కరించాలి

### - సిఐటియు జిల్లా కార్యదర్శి బసవరాజు



పీడీకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**మెదక్ మున్సిపాలిటీ, మే 17 ప్రభాతవార్త:** వీవోఏల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజు డిమాండ్ చేశారు. బుధవారం పీడీ అధికారికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా బసవరాజు మాట్లాడుతూ వీవోఏలను అనేక రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారితో అన్ని రకాల పనులు చేయిస్తున్నారని, చేయండి లేకపోతే వెళ్లిపొండి అనే మాటాలు మాట్లాడుతున్నారని అన్నారు. జిల్లా, మండల అధికారులు వీవోఏలను మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నామని మండిపడ్డారు. సీఐటీయూ ఆధ్వర్యంలో వీవోఏల సమ్మెలు కొనసాగిస్తామని అన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే పెద్దఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వీవోఏల సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్, వీవోఏల నాయకులు నర్సింలు, అనిత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల ఉపాధ్యక్షుడిగా రాజుగారి కృష్ణ



రాజుగారి కృష్ణను సన్మానిస్తున్న దృశ్యం

**కొల్చారం, మే 17 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన రాజుగారి కృష్ణ బీజేపీ మండల ఉపాధ్యక్షులుగా బుధవారం నియామకం అయ్యారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు పాపగారి రమేష్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పాల్వంచ రాజేందర్‌గౌడ్, ఉపాధ్యక్షులు జంగంగారి శ్రీకాంత్‌గౌడ్, జిల్లా ఐటీ సెల్ కోకన్వీనర్ చౌరిగారి భాస్కర్, నర్సాపూర్ అసెంబ్లీ ఐటీ సెల్ కన్వీనర్ చక్రధర్‌గౌడ్, కోకన్వీనర్ దుర్గాప్రసాద్‌గౌడ్, వివిధ గ్రామాల శక్తి కేంద్రాల ఇంచార్జిలు వడ్ల చంద్రశేఖర్, సిద్ధిరాంరెడ్డి, కమ్మరి వెంకటేశం, మండల మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఖలీల్, బూత్‌ల అధ్యక్షులు నాయకోటి మహిపాల్, యాదగిరి, గంగాపురం రవీందర్‌గౌడ్, తమ్మలి సంతోష్, గ్రామాల ప్రధాన కార్యదర్శులు గంగాల యాదగిరి, కుమ్మరి శివ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా పెట్టిన అట్రాసిటీ కేసు ఎత్తివేయాలి

### -పద్మశాలి రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నాగరాజు

**హుస్నాబాద్, మే 17,ప్రభాతవార్త :** వరంగల్ ఎంజిఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్‌పై కార్పొరేట్ ఆసుపత్రి యాజామాన్యాలు కుట్రచేసి పెట్టించిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును వెంటనే ఎత్తివేయాలని పద్మశాలి రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పడాల నాగరాజు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎంజిఎం ఆసుపత్రిలో చంద్రశేఖర్ నిజాయతీగా పనిచేస్తూ రోగులకు మంచి వైద్యం అందిచడంతో పాటు కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా నష్టపోవద్దని ప్రజలను చైతన్యం చేస్తున్నాడనే కోపంతో కొంతమంది కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు కుట్ర చేసి కేసు నమోదు చేయించారని మండిపడ్డరు.

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి : ఎంపిపి, జడ్‌పిటిసి

**అక్కన్నపేట, మే 17,ప్రభాతవార్త :** మండలంలోని కట్కూర్ గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని ఎంపిపి మాలోతు లక్ష్మిభీలునాయక్, జడ్పిటిసి భూక్య మంగశ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శంకర్, పర్యవేక్షకులు మల్లేశం, ఎంపిటిసి సుధేష్ణ, ఉపసర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి మోహన్ పాల్గొన్నారు.



ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం కింద రోడ్లు శుభ్రం చేస్తున్న దృశ్యం

## కోయగూడ తండాకు చెందిన యువకుడి అదృశ్యం

**కంది, మే 17, ప్రభాతవార్త:** మండలంలోని కోయగూడ తండాకు చెందిన యువకుడు మెగావత్ సంతోష్ (25) అదృశ్యమయినట్లు సంగారెడ్డి రూరల్ ఎస్ఐ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. కోయగూడ తండాకు చెందిన మెగావత్ సంతోష్‌కు చిన్నప్పటి నుంచి ఫీట్స్ వ్యాధితో అవస్థలు పడుతున్నాడన్నారు. ఈ నెల 15వ తారీఖున ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయాడని, ఇంట్లో నుంచి వెళుతున్న సమయంలో పసుపురంగు నల్లని డబ్బాలు గల చెక్స్ షర్టు, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని, గొంతుపై పుట్టుమచ్చ ఉందని, లంబాడి భాష మాత్రమే మాట్లాడగలడన్నారు. అదృశ్యమైన యువకుడి ఆచూకి కానవస్తే సంగారెడ్డి రూరల్ పోలీసు ఠాణా ఎస్‌హెచ్ఓ 8712656746, రూరల్ సిఐ 8712656719, రూరల్ పోలీసు ఠాణా 8919785080లకు సమాచారం అందించాలని రూరల్ ఠాణా అధికారి వివరించారు.

## దాడి చేసిన వ్యక్తికి 3 నెలల జైలు : టౌన్ ఎస్ఐ

**జహీరాబాద్, మే 17, ప్రభాతవార్త:** నెల నెల అద్దె చెల్లించినా ఇంకా బకాయి పడ్డ అద్దె చెల్లించాలని మందుల దుకాణంపై దాడి చేసి ఔషద సీసాలను ధ్వంసం చేసిన వ్యక్తికి 3 నెలల జైలు శిక్షతో పాటు రూ.3వేల జరిమానా విధిస్తూ జహీరాబాద్ కోర్టు తీర్పు చెప్పినట్లు జహీరాబాద్ టౌన్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం.. మున్సిపల్ పరిధిలోని చిన్న హైద్రాబాద్ గ్రామానికి చెందిన గంగా రం జగన్ మోహన్‌రెడ్డి జహీరాబాద్ పట్టణానికి చెందిన మహ్మద్ నయీముద్దీన్ (40)కు చెందిన షట్టర్ అద్దెకు తీసుకుని మెడికల్ దుకాణం నిర్వహించారు. 2016లో నయీమోద్దిన్ షట్టర్‌ను ఖాళీ చేసి మాజీ ఎంపి యం బాగారెడ్డి నివాసం పక్కలో మరో షెట్టర్ అద్దెకు తీసుకుని దుకాణాన్ని నిర్వహిం చుకుంటుండగా 9 సెప్టెంబర్ 2016న గంగారం జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహిస్తున్న మెడికల్ దుకాణానికి నయీ మోద్దిన్ వెళ్లి తనకు ఇంకా రూ.65వేలు అద్దె బాకీ ఉన్నావని, అవి చెల్లించేది ఎప్పుడురా అంటే నానా భూతులు తిడుతూ దుకాణంలోని మందు సీసీలను ధ్వంసం చేసి భయాందోలన సృష్టించాడన్నారు. అప్పట్లో జగన్‌మోహన్‌రెడ్డి ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసి సాక్షాదారాలను సేకరించి చార్జ్‌షీ ట్ దాఖలు చేశారన్నారు. కేసును కోర్టులో ఏపిపి వై శ్రీపాల్‌రెడ్డి వాధించారన్నారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి అనూష నిందితుడు యండి నయీమోద్దిన్‌కు 3నెలల జైలు శిక్షతో పాటు 3వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లిడించినట్లు ఎస్ఐ వివరించారు.

## న్యాల్‌కల్‌లో ఎరువుల దుకాణం తనిఖీ



ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఏఓ లావణ్య దృశ్యం

**న్యాల్‌కల్, మే 17, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని ఎరువులు, పురుగుల మందు దుకాణాన్ని బుధవారం మండల వ్యవసాయ అధికారి ఎన్ లావణ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణంలో క్రయ వక్రయాలు చేస్తున్న ఎరువులు, పురుగు మందుల వివరాల రికార్డులను పరిశీలించారు. ఖరీఫ్ సీజన్‌పత్తి విత్తనాలు నిల్వ తదితర వివరాలపై దుకాణం నిర్వహకులను అడిగితెలుసుకున్నారు. దుకాణంలో క్రయ విక్రయాలు చేసే ప్రతి ఒక్కరికి రశీదులు అందించాలని నిర్వాహకులకు సూచించారు.

## ఎస్‌బిఐ బీమా చెక్కు పంపిణీ

**న్యాల్‌కల్, మే 17, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని ఎస్‌బిఐ బ్యాంక్‌లో ప్రధాన మంత్రి జీవన్‌జ్యోతి భీమా యోజన (పిఎంజెజెబివై) పాలసీ తీసుకున్న వ్యక్తి మృతి చెందడటంతో నామినికి బ్యాంక్ మేనేజర్ 2 లక్షల భీమా చెక్కును అందచేశారు. బుధవారం బ్యాంక్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని వడ్డి గ్రామానికి చెందిన మీదొడ్డి సూర్యప్ప పిఎంజెజెబివైలో పాలసీ తీసుకుని ఉన్నాడు. ఇటీవల సూర్యప్ప అనారోగ్యంతో మృతి చెందడటంతో భీమా సొమ్ము 2 లక్షల రూపాయలను నామిని మీదొడ్డి యశోదకు అందచేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ శివాజీ నాయక్ మాట్లాడుతూ ప్రతి వినియోగదారుడు పిఎంజెజెబివైలో చేరి తమ కుటుంబానికి భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. బ్యాంక్ మేనేజర్ శివాజీ నాయక్, ఫీల్డ్ ఆఫీసర్ మహేష్ కుమార్, వంశీకృష్ణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కప్ క్రీడలు ప్రారంభించిన జెడ్పీటీసీ



ఎమ్మార్వో శివకుమార్, ఎండివో హరినందన్‌రావుతో కలిసి సిఎం క్రీడలను ప్రారంభించిన జెడ్పీటీసీ పైతర మీనాక్షిసాయికుమార్

**మునిపల్లి, మే 17, ప్రభాతవార్త :** సిఎం కెసిఆర్ సూచన మేరకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సిఎం కప్ క్రీడలను అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సూచనమేరకు బుధవారం మునిపల్లి మండల కేంద్రంలో అధికారులలు, ప్రజాప్రతిధులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జెడ్పీటీసి పైతర మీనాక్షి సాయి కుమార్ మాట్లాడుతూ సిఎం కేసిఆర్ యువత క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో సిఎం కప్ క్రీడా కార్యక్రమాన్ని తీసుకొచ్చారని యువత క్రీడల్లో రాణించి మంచి నైపుణ్యం పొందాలన్నారు. క్రీడల మానసికోల్లాసానికి దోహద పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పైతరసాయికుమార్, వైస్ ఎంపిపి క్రమూద్దీన్, సీనియర్ నాయకులు బాబుపటేల్, ఎంఈవో దశరథ్, సర్పంచ్ రమేష్, విశ్వనాథం, నాయకులు వెంకటేశం, ఇమ్రాన్, నగేష్ పాల్గొన్నారు.

## అంబలి ఆరోగ్యానికి చాలా మంచిది : సిఐ

**గజ్వేల్, మే 17 (ప్రభాతవార్త):** అంబలి ఆరోగ్యానికి చాలా మంచిదని గజ్వేల్ సిఎం వీరప్రసాద్ అన్నారు. గజ్వేల్ పట్టణంలో శ్రీ వాసవిమాత చలివేంద్రం ఆధ్వర్యంలో బుధవారం అంబలి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐ వీరప్రసాద్ హాజరై అంబలి పంపిణీ చేశారు. అనంతరం సిఐ మాట్లాడుతూ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అంబలి పంపిణీ కార్యక్రమం ప్రయాణీకుల దాహార్తిని తీరుస్తుందని అన్నారు. అంబలి సేవించడం వల్ల ఎండ దెబ్బ తగలకుండా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో నాచారం ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, తోట బిక్షపతి, మరుమాముల ఓంకార్, అంతునూరి శివకుమార్, జూలకంటి ప్రభాకర్, అత్తెల్లి లక్ష్మయ్య, డాక్టర్ సుధాకర్, బాషెట్టి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

### జేఈఈ మెయిన్స్‌లో ముగ్గురు విద్యార్థులు

విద్యార్థులుకరీంనగర్‌లోనిఆకాష్‌బైజూస్ విద్యార్థులు ముగ్గురు ఇటీవల జరిగిన జాయింట్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ 2023 మెయిన్‌లో 99పర్సంటైల్ ఆపైన సాధించారు. ఈ ముగ్గురు విద్యార్థుల్లో 99.84 పర్సంటైల్‌ను వేముల సిద్దార్థ సాధించిగా సంకిటి ఐశ్వర్యరెడ్డి 99.68 పర్సంటైల్‌ను కార్యాడ వరప్రసాద్‌రెడ్డి 99.60 పర్సంటైల్ సాధించారు. ఈ సందర్భగా విద్యార్థులను అభినందించిన ఆకాష్‌చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అభిషేక్ మహేశ్వరీ మాట్లాడుతూ అసాధారణ ప్రతిభనబరిచిన విద్యార్థులను అభినందిస్తున్నానన్నారు.



సిఎం కప్‌లో గెలుపొందిన క్రీడాకారులతో అధికారులు



సిఎం కప్ క్రీడల ముగింపు సమావేశంలో మాట్లాడుతున్న డిసిఎంఎస్ చైర్మన్ దృశ్యం



విజేతలకు బహుమతులు అందజేసిన దృశ్యం



సిఎం కప్‌ను కైవశం చేసుకున్న మేధపల్లి కబడ్డీ జట్టు దృశ్యం

# అట్టహాసంగా ముగిసిన సిఎం కప్ క్రీడలు

**జహీరాబాద్, మే 17, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణ శివారులోని రంజోల్ గురుకుల పాఠశాల ఆవరణలో ఈ నెల 15వ తారీఖు నుంచి కొనసాగుతున్న సిఎం కప్ క్రీడలు బుధవారంతో ఘనంగా, ప్రశాంతంగా ముగిసాయి. మండల స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులకు మండల ప్రత్యేక అధికారి వసంత కుమారి, ఎంపిడిఓ సుమతిలు బహుమతులు, ధృవపత్రాలు అందచేశారు. మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీల్లో తలపడే అవకాశం ఉంటుందని, జిల్లా స్తాయిలో సైతం రాణించాలని వారు సూచించారు. కార్యక్ర మంలో ఎంపిఓ మహేష్, ఎంఈఓ బస్వరాజ్, ఆయా పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు, పంచాయితీ కార్యదర్శులు, క్రీడాకారులు, అధికారులు పాల్గొన్నారు.

### క్రీడలపై యువత ఆకర్షితులు కావాలి

**ఝరాసంగం, మే 17, ప్రభాతవార్త:** క్రీడలపై యువత ఆకర్షితులు కావాలని, క్రడీలతో మంచి భవిష్యత్తు, ఆరోగ్యం దక్కుతుందని ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ అన్నారు. బుధవారం ఝరాసంగంలో మండల స్థాయి సిఎం కప్ క్రీడల ముగింపును పురష్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి శివకుమార్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులను అభిందించారు. క్రీడలపై రాష్ట ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని గుర్తు చేశారు. కార్యక్రమంలో అదనపు డిఆర్‌డిఓ జయదేవ్, ఎంపిడిఓ సుజాత, ఎస్ఐ రాజేందర్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్, మేదపల్లి సర్పంచ్ పరమేశ్వర్‌పాటిల్, కేతకి ఆలయ కమిటి చైర్మన్ నీల వెంకటేశం, బిఆర్ఎస్ నాయకులు బొగ్గుల సంగమేశ్వర్, వెంకటేశం, ప్రభు పాటిల్, ఏజాజ్‌బాబ తదితరులు పాల్గొన్నారు.

మంవడల కేంద్రమైన ఝరాసంగంలో ఈ నెల 15వ తారీఖు నుంచి కొనసాగుతున్న సిఎం కప్ క్రీడా పోటీలు బుధవారంతో ప్రశాంతంగా ఘనంగా ముగిసాయి. మండల స్థాయి కబడ్డీ పోటీల్లో మండలంలోని మేదపల్లి జట్టు మండలంలోని చిలమామిడి జట్టుపై జయకేతనం ఎగరేసి జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు. గెలుపొందిన క్రీడాకారులకు ఎంపిడిఓ సుజాత, మేతపల్లి సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్‌లు కప్పును అందించి అభినందించారు.

### న్యాల్‌కల్‌లో..

**న్యాల్‌కల్, మే 17, ప్రభాతవార్త:** ఈ నెల 15వ తారీఖున మండలంలోని హద్నూర్ గ్రామంలో ప్రారంభమైన మండల స్తాయి చీఫ్ మినిస్టర్ కప్ క్రీడా పోటీలు బుధవారతో ముగిసాయి. పోటీలు సజావుగా, ప్రశాంతంగా సాగేలా రూరల్ సిఐ నోముల వెంకటేశం, ఎస్ఐ విన య్ కుమార్, ఎంపిడిఓ వెంకట్‌రెడ్డిలు ప్రజాప్రతినిధులు, యువకులతో కలిసి తగు చర్యలు తీసుకున్నారు.

### మండల స్థాయి విజేతలు

వాలీబాల్ పోటీలో మిర్జాపూర్(బి) మొదటి స్థానాన్ని దక్కించుకోగా బసంత్‌పూర్ టీం రెండవ స్థానాన్ని కైవశం చేసుకుంది. కబడ్డీలో మొదటి స్థానం హద్నూర్, రెండవ స్థానంలో మరియంపూర్ జట్లు నిలిచాయి. కో–కోలో హద్నూర్, మెటల్‌కుంట జట్లకు, 100 మీటర్ల రన్నింగ్‌లో మొదటి బహుమతి సంతోష్‌రెడ్డి, రెండవ బహుమతి బాల్‌రాజ్, 400 మీటర్ల రన్నింగ్‌లో మొదటి బహుమతి బాల్‌రాజ్, రెండవ బహుమతి ప్రవీణ్‌కుమార్‌లు దక్కించుకున్నట్లు ఎంపిడిఓ వెంకట్‌రెడ్డి వివరించారు. ముగింపు కార్యక్రమంలో క్రడీపోటీల్లో గెలుపొందిన జట్లకు క్రీడాకారుల హర్షద్వానాల మధ్య అధికారులు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షులు అంజమ్మ, డిఎల్‌పిఓ రాఘవరావు, ఎంపిడిఓ వెంకట్‌రెడ్డి, ఎంపిఓ సురేష్, ఎంఈఓ మారుతి రాథోడ్, సిఐ నోముల వెం కటేశం, ఎస్సై వినయ్‌కుమార్, పిడి జైపాల్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, క్రీడాకారులు, యువకులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సొసైటీ చైర్మన్ దృశ్యం

## సదాశివపేటలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సదాశివపేట, మే 17, ప్రభాతవార్త:** పట్టణంలో పిఎసిఎస్ సౌజన్యంతో బుధవారం మక్కలు, జొన్నల కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ రత్నాకర్‌రెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షులు పట్లోళ్ల అమరేందర్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా రత్నాకర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ ఆరుగాలం కష్టించి పండించిన పంటలను రైతులు దళారులక అమ్ముకుని ఆర్థికంగా నష్టపోకుండా ఉండేందుకు రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకుని మద్దతు ధర అందుకోవాలని సూచించారు. మండలంలోని ఏ గ్రామంలో మక్క, జొన్న ధాన్యం అధికంగా ఉంటే అదే గ్రామంలో రైతుల సమక్షంలో పంటను కొనుగోలు చేస్తారని, ఫలితంగా రవాణా చార్జీలు మిగటడంతో పాటు సమయం ఆదా అవుతుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి అనిత, విజయకుమార్, మాజీ సొసైటీ చైర్మన్ గడిల సుదీర్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, సొసైటీ డైరెక్టర్లు విఠల్‌రెడ్డి, శేఖర్, రవి, సర్పంచ్‌లు ఎంకేపల్లి శేఖర్, మార్కెట్ కమిటి సూపరిండెంట్ శ్రీనివాస్, అరిఫక్షద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు వార్డుల్లో సిసి రోడ్లు నిర్మాణం : మాజీ ఎమ్మెల్యే



రోడ్డ పనులను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ దృశ్యం

**సదాశివపేట, మే 17, ప్రభాతవార్త:** పట్టణంలోని 3, 4 వార్డులలో 1 కోటి 80 లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే, హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్ భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. 90లక్షల రూపాయల చొప్పున రెండు వార్డులలో సిసి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, ఆయా వార్డుల ప్రజల 15సంవత్సరాల రోడ్డు కలలు త్వరలోనే తీరనున్నాయని చింత ప్రభాకర్ ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్, వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు, ఆయా వార్డు ప్రజలు ఉన్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం: ఎంపిపి



విజేతలకు బహుమతులను అందజేస్తున్న ఎంపిపి బాలేషంగౌడ్

**జగదేవ్‌పూర్, మే 17 (ప్రభాతవార్త):** మానసిక ఉల్లాసానికి, దేహ దారుధ్యానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని ఎంపిపి బాలేషంగౌడ్ అన్నారు. గత రెండు రోజులుగా మండలకేంద్రంలో నిర్వహించిన సిఎం కప్ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బుధవారం బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడలపై దృష్టి మళ్ళించేందుకు ఈ క్రీడా పోటీలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. యువత క్రీడలపై మక్కువ చూపి జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో రాణించాలని అన్నారు. తదనంతరం ఇటీవల ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరంలో 470కి గానూ 465 మార్కులు సాధించి రాష్ట్రంలో 4వ స్థానంలో నిలిచిన జగదేవ్‌పూర్‌కు చెందిన అశ్రిత శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిటిసి కవిత శ్రీనివాస్‌రెడ్డి, మండల కో–ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఎక్బాల్, స్థానిక ఉపసర్పంచ్ బింగి మల్లేశం, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు రాజపేట చంద్రం, వార్డు సభ్యులు మచ్చ గణేష్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బుద్ద నాగరాజు, మాజీ సర్పంచ్ కరుణాకర్‌ముదిరాజ్, సూపరింటెండెంట్ ఆంజనేయులు, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## సంపూర్ణ అంధత్వ నిర్మూలనే సిఎం కెసిఆర్ లక్ష్యం : మున్సిపల్ చైర్మన్

**గజ్వేల్, మే 17 (ప్రభాతవార్త):** రాష్ట్రంలో సంపూర్ణ అంధత్వ నిర్మూలనే సిఎం కెసిఆర్ లక్ష్యమని గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్.సి.రాజమౌళి అన్నారు. బుధవారం గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 16వ వార్డు లక్ష్మిప్రసన్న నగర్ కాలనీలో గల సెయింట్ జేవియర్ స్కూల్‌లో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం రాష్ట్రంలోని విజయవంతంగా కొనసాగుతుందన్నారు. సిఎం కెసిఆర్, మంత్రి హరీష్ రావుల సారధ్యంలో ఎక్కడా లేనివిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని దేశంలోని అన్ని రాష్ట్రాలు ఆదర్శంగా తీసు కొని వారి రాష్ట్రాల్లో ప్రారంభిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు భాగ్యలక్ష్మి దుర్గాప్ర సాద్, ఉప్పల మెట్టయ్య, సెయింట్ జేవియర్ పాఠశాల యాజమాన్యం శ్రీనివాస్, జిల్లా బాలల సంక్షేమ సభ్యులు దేశబోయిన నర్సింలు, వైద్య సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.



కేతకి ఆలయంలో హుండీని లెక్కిస్తున్న దృశ్యం

## సంగమేశ్వరుడి ఆదాయం రూ. 33లక్షలు

**ఝరాసంగం, మే 17, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీ కేతకి సంగమేశ్వరుడి హుండీని బుధవారం లెక్కించారు. ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి చేరుకున్న భక్తులు (82 రోజులు) తమ మొక్కుబడిలో భాగంగా స్వామి వారికి చెల్లించుకున్న హుండీని దేవాదాయ శాఖ ఇన్‌చార్జి కమీషనర్ శివరాజ్ ఇన్స్‌పెక్టర్ రంగారావు, ఆలయ ఇఓ శశిధర్, ఆలయ కమిటి చైర్మన్ నీలా వెంకటేశం ఆధ్వర్యంలో ఆలయ హుండీని లెక్కించగా 33లక్షల 51వేల 740 రూపాయలు ఆదాయం సమకూరింది. కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు సంగన్న ముదిరాజ్, ఎంపి నాగన్న, లక్ష్మయ్య, సిద్దన్న, జూనియర్ అసిస్టెంట్ శివకుమార్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కల్తీ విత్తనాల నిరోధానికి వ్యాపారస్తులకు అవగాహన



కల్తీ విత్తనాల గురించి వ్యాపారస్తులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

**రామాయంపేట, మే 17, ప్రభాతవార్త :**

వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో విత్తన డీలర్లకు విత్తన చట్టంపై అవగాహన కల్పించారు. బుధవారం నాడు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారులతో పాటు పట్టణంలో ఉన్న విత్తన, ఎరువుల వ్యాపారస్థులు పాల్గొన్నారు. అనంతరం సీఐ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ కాలం చెల్లిన విత్తనాలు, కల్తీ విత్తనాలను సరైన వివరాలు లేకుండా వాటిని అమ్మకూడదని, ఒకవేళ అలాంటి విత్తనాలను ఎవరైనా అమ్మినట్లైతే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన డీలర్లను హెచ్చరించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి రాజ్‌నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీస్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన వాపారం చేసే విత్తన డీలర్లకు, రైతులకు విత్తన చట్టం గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా విత్తన వ్యాపారం చేసే డీలర్లు తప్పనిసరిగా లైసెన్సులు కలిగిఉండడం, అమ్మిన ప్రతి విత్తనానికి బిల్ ఇవ్వడం, నాణ్యమైన విత్తనాలను రైతులకు అందజేయడం, విత్తన చట్టం 1983 ప్రకారం స్టాక్ రిజిస్టర్‌లను సరిగా మెయింటెన్ చేయడం, ధరల పట్టిక, స్టాక్ వివరాలను అందరికి కనిపించే విధంగా ప్రదర్శించడం వంటివి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ రంజిత్‌తో పాటు విత్తన డీలర్లు పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యాధిపై అవగాహన కల్పించడం కోసం ర్యాలీ

**రామాయంపేట, మే 17, ప్రభాతవార్త :** రామాయంపేట పట్టణంలో బుధవారం నాడు డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నుండి ర్యాలీ ప్రారంభించారు. స్థానిక మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ జెండా ఊపి ర్యాలీని ముందుకు నడిపించారు. ఈ ర్యాలీ ఆసుపత్రి వద్దనుండి ప్రధాన రహదారి గుండా బస్టాండ్ వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో ధర్మారం ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ హరిప్రియ, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరిండెంట్ లింబాద్రితో పాటు వైద్యు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ నగర్‌లో బస్తీ దర్శన్

**రామచంద్రాపురం, మే 17, ప్రభాతవార్త: రామచంద్రాపురం** డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్ కాలనీలో బుధవారం బస్తీదర్శన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిహెచ్‌ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలసి స్థానిక కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ హాజరై కాలనీ ప్రజల సమస్యలను అడగితెలుసుకున్నారు. కాలనీలో అధికారులతో కలిసి పర్యటించిన కార్పోరేటర్ దృష్టికి కాలనీ వాసులు పలు సమ్యలను విన్నవించుకున్నారు. కాలనీలో రోడ్ల పరిస్థితి దయనీయంగా ఉందని, చిన్న పాటి వర్షాలకే రోడ్లన్నీ జలమయం అవుతున్నట్లు, మారుతి ఆస్పత్రి నుంచి పార్కు వరకు చిన్న వర్షం కురిసిన సమస్యలు తప్పడం లేదని కాలనీ వాసులు బస్తీదర్శన్ దృష్టికి తెచ్చారు. దశల వారిగా కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని ప్రజలకు హామి చేశారు. సంజీవరెడ్డి లైన్‌లో డ్రైనేజి పైప్‌లైన్ వేయడంతో రోడ్డు చెడిపోయిందని, అందుకు 40 లక్షల రూపాయలతో సిసి రోడ్డు కొరకు మంజూరు అయ్యాయని కార్పోరేటర్ కాలనీ వాసులకు వివరించారు. కార్యక్రమంఓల ఏఈ ప్రభు, కాలనీ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నరేంద్ర బాబు, గోల శ్రీనివాస్, రవి తేజ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



కాకతీయ నగర్ కాలనీలో బస్తీ దర్శన్‌లో పాల్గొన్న కార్పోరేటర్ పుష్ప నగేశ్



రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న చింత ప్రభాకర్

## ఘనంగా రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన

**సదాశివపేట, మే 17, ప్రభాతవార్త:** మండలంలోని ముబారక్‌పూర్‌లో బుధవారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో ఘనంగా కొనసాగాయి. పూజా కార్యక్రమాలకు బిఆర్ఎస్ యువ నేత చింత సాయినాథ్ హాజరు కాగా ఆలయ కమిటి నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో చింత సాయినాథ్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీవాణి దశరథ్, ఎంపిపి అధ్యక్షులు తొంట యాదమ్మ కిష్టయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు, వెల్లూర్ సర్పంచ్ లక్ష్మారెడ్డి, ఆత్మకూరు ఎంపిటిసి సభ్యులు సత్యనారాయణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సుధాకర్, మాజీ ఎంపిటిసి సభ్యులు శ్రీశైలం, మాజీ సర్పంచ్ మాణిక్‌రెడ్డి, గడ్డమీది సత్యనారాయణ, పట్టణ యువత అధ్యక్షులు బిట్ల ప్రేమ్‌కుమార్, నాయకులు పాపయ్య, మల్లేశం గౌడ్, రాజుగౌడ్ పాల్గొన్నారు.

## ముంగి కంపెనీ కార్మిక సంఘం అధ్యక్షులుగా రాములు



అధ్యక్షులుగా గెలుపొందిన ఎంజి రాములను సన్మానిస్తున్న దృశ్యం

**జహీరాబాద్, మే 17, ప్రభాతవార్త:** జహీరాబాద్ సమీపంలోని ముంగి బ్రదర్స్ ఇంజనీరింగ్ కంపెనీలో బుధవారం గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో తెలంగాణ కార్మిక సంఘం అభ్యర్థిగా పోటీ చేసిన హెగ్గెల్లి రాములు సంఘం అధ్యక్షులుగా విజయం సాధించారు. కంపెనీలో 64 మంది కార్మికులకు ఓటు హక్కు ఉండగా ఎన్నికల్లో 63 మంది తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. పోటీలో రాములుకు 40 మంది కార్మికులు తమ ఓటు తో మద్దతు పలుకగా బిఎంఎస్ అభ్యర్థి మల్లేష్‌కు 23 ఓట్లు పోలు కావడంతో రాములు 17 ఓట్ల మెజార్టీతో విజయం సాధించినట్లు ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ ప్రకటించారు. కార్మిక సంఘం అధ్యక్షులుగా విజయం సాధించిన రాములును కార్మికులు సన్మానించారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన నగేష్ శెట్కార్

**కంగ్టి, మే 17, ప్రభాతవార్త:** మండలంలోని నాగూర్ (బి) గ్రామానికి చెందిన కతే బస్వారాజ్ కుమారుడి వివాహం బుధవారం ఘనంగా నిర్వహించారు. వివాహ వేడుకలకు ఉమ్మడి మెదక్ జిల్లా ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ శెట్కార్ హాజరై నూతన వధు వరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మారుతిరెడ్డి, నాయకులు గోపాల్, మైపతి, జీవన్, రాజ్‌రెడ్డి, సంగారెడ్డి, పండరి, చందర్‌రెడ్డి, కళ్యాణ్‌రావు పాటిల్, మొగులప్ప, రాంగొండ, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## వివోఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎల్లయ్య



వివోఏల సమ్మెకు మద్దతు తెలుపుతున్న ఎల్లయ్య

**గజ్వేల్, మే 17 (ప్రభాతవార్త):** రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేపట్టిన వివోఏల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. గజ్వేల్ పట్టణంలో వివోఏలు చేపట్టిన సమ్మెకు బుధవారం ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వివోఏలతో వారికి సంబంధం లేని పనులను సైతం చేయిస్తూ శ్రమ దోపిడీ చేస్తుందన్నారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించి వారికి వేతనాలు పెంచడంతో పాటు వారి డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివోఏల సంఘం అధ్యక్షులు నిఖిత, రుక్మిణి, స్వామి, రాజు, నర్సింలు, యాదగిరి, శ్రీనివాస్, బిక్షపతి, రేణుక, రూప, లత, వసంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### బంగారు రుణం తీసుకున్న వినియోగదారులకు బహుమతులు

ఐఐఎఫ్ఎల్ ఫినాన్స్‌అనేది భారతదేశంలో ఒకపెద్ద బ్యాంకింగ్ ఫినాన్స్‌సంస్థ. బంగారు రుణాల మేళా బంగారురుణం తీసుకున్న వినియోగదారులందరికీ జూన్30 వరకు బహుమతులు అందజేస్తుందని తెలిపింది. ఈ సందర్భంగా ఐఐఎఫ్ఎల్‌లో బంగారు రుణాల అధికారి సౌరభ్‌కుమార్ మాట్లాడుతూ వినియోగదారుల నమ్మకం అనేది ఐఐఎఫ్ఎల్ ఫినాన్స్‌కు భారతదేశంలో అందరికీ ఆమోదించే బంగారు రుణాల బ్రాండ్‌అని లాంచ్ అవుతున్నప్పుడు అన్నారు.